సంపుటి : 1 జనవరి 2010 సంచిక : 5

# అద్భుతఘడియ

మాసపత్రిక

**Adhbhuthaghadiya**



దైవజనులు బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్‌గారు వారి బృందం

నాగాలాండ్ రాష్ట్రం దిమాపూర్‌లోని స్టేడియం గ్రౌండ్స్‌లో 2009 నవంబర్ 27,28,29

శుభసందేశ అద్భుత, స్వస్థత మహాసభలు

'నాగాలాండ్ టైమ్స్' దినపత్రికచే సభలకు విశేషప్రశంసలు - కనీవిని ఎరుగని

ఉజ్జీవజ్వాలల కుమ్మరింపు - అనేక మంది V.I.P. ల అభినందనలు





జిల్లా కలెక్టర్, వారి సతీమణి అభినందనలు-వారికి దైవజనుని ప్రార్థనాశీస్సులు

ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ జమీర్‌గారి కుమారుడు నాగాలాండ్ M.L.A. అపోక్ జమీర్ దంపతుల అభినందనలు దైవజనునిచే ప్రత్యేక ప్రార్థనలు



దివ్యసంగీతం



దైవజనులు శాంతవర్ధన్‌గారు బోధించి, దేవుని స్తుతించి ప్రార్థించి ఆరాధిస్తుండగా అనేక విశేష స్వస్థతలు

దైవజనుని ప్రార్థనల ద్వారా పరిశుద్ధాత్మ కుమ్మరింపు - విద్యలు, పెదబొబ్బలతో ప్రజలు తమ పాపాలను ఒప్పుకున్నారు - అనేక మంది స్టేజి మీదికి వచ్చి పడిపోయి రోదిస్తూ తమ రహస్యపాపాలు ఒప్పుకొని వారి అపవిత్ర శక్తుల నుండి విడుదల పొందారు. పరిశుద్ధాత్మ అభిషేకాన్ని పొందారు.

## దైవజనులు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా పరిశుద్ధాత్మ ప్రభంజనం! దేవునికే మహిమ !



# అద్భుతఘడియ

Volume-4,  Jan 2010

Chief adviser



అడ్రస్:
**అద్భుతఘడియ**
**మాస పత్రిక**
**పోస్ట్‌బాక్స్ -306**
**హేనా మేన్షన్స్**
**222, కన్నావారితోట 4వ లైను,**
**గుంటూరు - 522004.**
A.P. ఇండియా

సంవత్సర చందా రూ. **200/-లు.**
విడిప్రతి రూ. **20/-లు**

## సంపాదకీయ శుభసందేశం



మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో మన పాఠకులందరికీ
**నూతన సంవత్సర శుభాకాంక్షలు**

దేవుడు మనలను సజీవులనుగా నూతన సంవత్సరములోనికి ప్రవేశపెట్టినందుకు మనం దేవునికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలి. గత సంవత్సరమంతా దేవుడు చేసిన మేళ్లను సంస్మరించుకొని ఆయనకు ప్రతిమేలు నిమిత్తం వరుసగా కృతజ్ఞతాస్తుతులు చెల్లించి నూతన సంవత్సరమంతా ఆయన నడుపుదల నిమిత్తం, కృపనిమిత్తం ప్రభుని వేడుకుందాం.

గుడ్‌న్యూస్ మెసెంజర్స్ పరిచర్యలను ప్రభువు బహుగా దీవించాడు. దైవజనులు శాంతవర్ధన్‌గారు అనేక స్థలాల్లో అద్భుతమైన పరిచర్య జరిగించారు. వారి T.V. కార్యక్రమాలకు ప్రభావితులైన అనేకమంది ముఖ్యంగా అన్యులు క్రీస్తును అంగీకరించి బాప్తిస్మం కూడా పొందారు. వారి ప్రార్థనలను బట్టి వారు ప్రార్థించియిచ్చిన ప్రార్థననూనె ప్రభావంతో గొప్ప గొప్ప స్వస్థతా కార్యాలను జరిగించి ప్రభువు తన్నుతాను మహిమపరచుకున్నాడు.

ఈ నూతన సంవత్సరములో ప్రార్థనా మందిరాలకు నూతన స్థలాలు, నిధులు దేవుడు అనుగ్రహించునట్లు ప్రార్థించండి. ఆశ్చర్యకరంగా నేడు ఎటువంటి విదేశీ సహాయం లేకున్నా అనాథబిడ్డలనేకమందిని పోషించి చదువు చెప్పించగలుగుతున్నాం. ఈ విషయాల్లో మీరు అందిస్తున్న ప్రార్థనలు, సహాయ సహకారాలు అమోఘం.

నూతన సంవత్సరంలో మీ ప్రతి వొక్కరు దేవుని కృపలలో వర్ధిల్లి, పరిశుద్ధాత్మ అభిషేకాన్ని, వరాలను పొందుకోవాలని దైవజనులు శాంతవర్ధన్‌గారు గుంటూరు ఎల్షద్దాయ్‌చర్చిలో త్వరలో 40 రాత్రుల ఉపవాస ప్రార్థనలు ప్రారంభించనున్నారు. వారి నిమిత్తం మీరు సైతం ప్రార్థించమనవి. మన అద్భుతఘడియ పత్రికకు సంవత్సరచందా రూ. 200/-లు మాత్రమే గాక ప్రతి నెల రూ. 100/-లు పోషక సభ్యత్వం పంపి దైవాశీస్సులు పొందమనవి.

ఇట్లు – మీ ఎడిటర్ , **షాలి**

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886**

## ALL NIGHT PRAYER & WORSHIP SERVICE సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన

### ఏ భేదములేక అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం

**మరచిపోకండి! జనవరి 9 (మళ్లీ ఫిబ్రవరి 13 రాత్రి) రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**
**ALL NIGHT PRAYER కొరకు గుంటూరు కన్నావారితోటలోని ఎల్షద్దాయ్‌చర్చికి రావడం!**

**ప్రతి ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కూడా ఆరాధన గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో జరుగుతుంది. ఈ ఆరాధనలన్నిటిలో దైవజనులు శాంతవర్ధన్‌గారు యితర దైవసేవకులు, ప్రార్థనాయోధులు పాల్గొని దైవసందేశాలిచ్చి ఏ భేదమునూలేక వచ్చిన ప్రతి వొక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. జనవరి 16 (మళ్లీ ఫిబ్రవరి 20) (విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక) ప్రతినెల మూడవ శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరుగుతుంది.**

**ముఖ్య గమనిక: 2010 జనవరి 16వ తేది విజయవాడ మహిమాన్వితసభ ఇక ప్రతి 3వ శనివారం సాయంత్రం 6 గంటల నుండి విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక) జరుగును.**
**వివరాలకు ; డా॥ జేకె 9849819094, 9848113886**

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,
కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S. శాంతవర్ధన్**

**యువజ్యోతి**

# విశ్వాస విజయం

**(పెద్ద కథానిక)** **రచన - సిరి**



పనివాడు పెంచలయ్య పరుగెత్తుకొని వచ్చి మేడ మెట్లన్నీ వొక్క ఉదుటున ఎక్కివచ్చి ప్రఖ్యాత వ్యాపారవేత్త భుజంగరావ్ ఏకైక కుమార్తె 'స్వప్న' గది తలుపులు దబ దబా బాదాడు. మంచం మీద పడుకొని చిద్విలాసంగా తన friend స్నేహతో త్వరలో తిరుమలలో జరగబోయే తన వివాహాన్ని గూర్చి కబుర్లాడ్తోంది స్వప్న. భుజంగరావ్ ఎప్పుడూ వ్యాపార పనుల నిమిత్తం దేశ దేశాలు తిరుగుతుంటాడు. తన ఏకైక కుమార్తె 'స్వప్న' ఇంటర్ చదువుతుండగనే తల్లి చనిపోయింది. దాంతో స్వప్నను ఆయన ప్రాణ సమానంగా అల్లారు ముద్దుగా చూసుకొంటూ వస్తున్నాడు.

తన చెల్లి కొడుకు శ్రీధర్‌ను కూడా చేరదీసి స్వప్నతో సమానంగా పై చదువులు చదివిస్తున్నాడు. తన ఏకైక చెల్లి, వొక క్రైస్తవున్ని తలిదండ్రుల అభీష్టానికి విరోధంగా ప్రేమించి పెళ్లాడినందుకు ఆమెనెప్పుడో వెలివేశారు. ఒక ప్రమాదంలో ఆ దంపతులిద్దరూ చనిపోయినా శ్రీధర్ అపారమైన తెలివితేటలు కలిగినవాడు. దాదాపు వారాలు చేసుకొని బ్రతుకుతూ EMCET వరకూ క్రైస్తవ హాస్టల్‌లోనే చదువుతూ EMCET పాసైనా పైచదువులు చదవాలంటే స్థోమత లేని స్థితిలో, దిక్కుతోచని స్థితిలో వున్నప్పుడు మహామేధావియైన భుజంగరావ్ అతన్ని పిలిపించి స్వప్న చదివే Medical College ప్రక్కలోనే వుండే ఇంజనీరింగ్ కాలేజిలో B.Tech లో చేర్పించాడు. తన ఇంటికి Head Servant గా, College లో తన కుమార్తెకు Bodyguard గా, చదవంటే అంతగా శ్రద్ధలేని తన కుమార్తె స్వప్నకు వొక coach గా వుంటాడని పిలిపించాడు కానీ అతనికిచ్చి తన కుమార్తెను పెళ్లి చేసే ఉద్దేశ్యం అతనికి ఎంతమాత్రం లేదు. మరదలని స్వప్నతో చనువుగా వుండ ప్రయత్నిస్తే నా చేతుల్లో కుక్కచావు చావాల్సుంటుందని ముందే warning యిచ్చాడు భుజంగరావ్ శ్రీధర్‌కు. అతన్ని సదా కనిపెట్టి చూడ్డానికి కొంత మంది తన అనుచరులను, పనివారిని నియమించాడు రహస్యంగా. Church కి వెళ్లనిస్తేనే నేను వచ్చి మీ out house లో వుంటాను. లేకపోతే గవర్నమెంట్ హాస్టల్లో వుంటానని తెగేసి చెప్పాడు శ్రీధర్.

"ఏం మత పిచ్చిరా నీకు సచ్చిన మీ అమ్మకున్నట్లు ఆ కడజాతి మతమంటే!" అని విసుక్కుంటూనే permission grant చేశాడు భుజంగరావ్.

శ్రీధర్ చాలా నిఖార్సైన మనిషనికనిపెట్టేశాడు భుజంగరావ్ వొక నెలలోనే. కాబట్టి నిశ్చింతగా కుమార్తెకు ఏం కావలసినా అతనికి పురమాయించమని కూతురుతో చెప్పాడు. స్వప్నకు శ్రీధర్ అంటే తెగని ఇష్టం. కానీ అతడు Bible పట్టుకొని పదే పదే Churchకు వెళ్లడం ఆమెకెంత మాత్రం ఇష్టముండేదికాదు. అన్నిమతాలు వొకటే అని వాదించేది. ఒకటి, రెండుసార్లు యేసు ప్రభుని గూర్చి చెప్పబోతే " 'Daddy' కి చెప్తాను జాగర్త. నీ మత ప్రచారాలు, మతాంతీకరణలు బయట చేసుకో బాబు" అని బెదిరించింది. అతడు బెదిరిపోయి ముఖం చిన్న బుచ్చుకుంటే, ఆ రోజంతా నవ్వుతూ అతన్ని ఆటపట్టించింది. శ్రీధర్ ఏమాత్రం ఆమె చేస్తున్న పరిహాసాలకు, చిరు చిరు అవమానాలకు ప్రతీకారం తీర్చుకోవాలి అని మాటల్లో అనుకోలేదు. మౌనంగా వుండిపోయాడు.

స్వప్న తన స్నేహితురాలు స్నేహతో మాట్లాడ్తూ "ఏమోనమ్మా! వరునికి Suit ఎంపిక, మిగిలిన వ్యవహారాలన్ని మా సాధుజీనే చూస్తున్నాడు" అంది.

"సాధుజీ అంటే చలనంలేని చలమయ్య. కదలికలేని కొండయ్య, నీ body guard, నీ head cook అయిన మీ బావ శ్రీధరేనా" అని అడిగింది తన ప్రాణస్నేహితురాలు స్నేహ. ఆమె తండ్రికి మైకా గనులున్నాయ్.

"ఏయ్! స్నేహదానా! నీవు మా బావను head cook అన్నావంటే మాత్రం నీతో స్నేహం cut చేసేస్తానంతే'!

అంది స్వప్న చిరుకోపంతో.

"అబ్బ! అతనితో రోజూ పొద్దున్నే Strong Coffee Special గా చేయించుకొని తాగుతావుకదా?! అందుకే అలా అన్నాన్లేవే. Sorry. ఆ title withdraw చేసేసుకుంటున్నాను. మీ బావ మీద అంత ప్రేముంటే అతన్నే చేసుకోక పోయావేమే" అంది స్నేహ.

"అలా చేస్తే మా నాన్న గుండె ఆగి చచ్చిపోడా?! మా మేనత్తను ఎందుకు ఇంట్లోనుండి వెళ్లగొట్టారో నీకు చెప్పాను గదా? ఇక నేను అలాచేస్తే ఇంకేమైనా వుందా? మా నాన్న గుండెను నేను నిలువుగా చీల్చిన దాన్నవుతాను. ఒకవేళ అతడు ఆ మత పిచ్చి మానుకుంటే కొద్దిగా అతని case consider చేయొచ్చేమో. కానీ మా బావ వాస్తవానికి చాలా చాలా మంచివాడే. నాకోసం మన కాలేజి రౌడీలతో తన్నులు కూడా తిన్నాడు నీకు తెలుసుగదా! మా నాన్నంటే మహా భయం. మహాపిరికి. ఎప్పుడూ ఆ మతగ్రంథం లేకపోతే Study books కూడా ముట్టుకోడు. He is a misfit for love " అంది నవ్వుతూ.

"పోనీ నేను చేసుకోనా?" అంది స్నేహ ఫోన్‌లోనే విరగబడి నవ్వుతూ.

“ఎయ్! ఛంపేస్తా! నేను మళ్లీ call చేస్తాను. ఎవరో తలుపు తడ్తున్నారు. ఒకవేళ మా బుద్ధూ జాగింగ్ cancel చేసుకొని వచ్చారేమో” అని callphone cut చేసి అలాగే గుమ్మం దగ్గరకు వెళ్లి తలుపుతీసింది.

బయట పెంచలయ్య చేతులుకట్టుకొని కనబడ్డాడు. “శ్రీధర్‌బాబు బొత్తిగా మన మతిలో లేరమ్మా, జ్వరంతో వొళ్లు కాలిపోతోంది. మధ్యాహ్నం భోజనం కూడా తినలేదు. మీతో చెబుతానంటే ససేమిరా వద్దన్నాడు. వాంతులు కూడా అయ్యాయ్. ఏవో మాత్రలు వేసుకున్నాడు. మన స్పృహలో కూడ లేడమ్మా. నిన్నంతా వర్షంలో తడిశాడు కదమ్మా అందుకే అలా జ్వరంతో వొళ్లు కాలిపోతోందనుకుంటాను” అన్నాడు.

స్టెతస్కోప్ తీసుకొని యింకేమి ఆలోచించకుండా out house వైపు పరుగెత్తింది స్వప్న. తానే నిన్నవొక నవల, coffeenut shop నుండి Irish coffee తెమ్మంటే భోరున కురిసే వర్షంలోనేవెళ్లి పలుచోట్ల వెదకి Valentines day రోజున London లో వెలువడిన ఆ నవలను, ఐరిష్ కాఫీని వినమ్రంగా తీసుకొనొచ్చి అందించాడు. నిజానికి తానొక sadist. అంతవర్షంలో అలా పంపకుండా వుండాల్సిందేమో అనుకుంది రాత్రి స్వప్న.

★ ★ ★ ★ ★

మొట్టమొదటిసారిగా out house లోకి అడుగుపెట్టింది స్వప్న. ఏదైనా పనుంటే ఫోన్ చేసేది. లేకుంటే out house బయటే నిలబడి “ఏయ్ సాధుజీ! ప్రీస్ట్ సాధుజీ! శ్రీశ్రీశ్రీధర్” అని బయటి నుండి అరచేది. వెంటనే బయటికి పరుగెత్తుకొంటూ వచ్చేవాడు శ్రీధర్.

ఇల్లంతా చక్కగా సర్ది వుంది. ముందే జారిచేసిన హెచ్చరికలను బట్టీ ఎక్కడా మత సంబంధ ఫోటోలు కనబడలేదు. కానీ ప్రక్కన వొక bible మాత్రముంది. అది తెరుస్తూనే వొక పాత photo కనబడింది. అది తనదే! తన photo ఎప్పుడు అపహరించాడో ఏమో! అమ్మో! పైకి కనిపించేంత అమాయకుడు కాదు సాధుజీ అనుకొంది స్వప్న. అయినా తానెప్పుడూ అంత cheap dress వేసుకోలేదే. ఇది నా photo కాదు అనుకొని ఆ ఫోటోను వెనక్కు త్రిప్పిచూస్తే అక్కడ పెద్దగా ‘అమ్మ’ అని రాసివుంది. అంటే ఆ photo శ్రీధర్ తల్లిది అంటే తన మేనత్తదన్నమాట. ఆమె పోలికలు చాలా తనలో వున్నట్లు గ్రహించింది. తానెప్పుడు వారిని ఎదిగింతర్వాత చూడలేదు. కొన్ని పత్రికలు వున్నాయ్. అవి తిరిగేస్తే శ్రీధర్ కథలు కవితలు కూడా వ్రాస్తాడని అర్థమైంది.

‘అరె ఎంత Idiot ని. ముందు రోగి పరిస్థితి చూడకుండా వొక detective మాదిరి యివన్ని వెదుకుతున్నానే’ అనుకొని శ్రీధర్ నుదుటి మీద చేయి వేసి చూసింది. వొళ్లు సలసలా కాగిపోతోంది. చాలా గాఢనిద్రలో వున్నాడు. శ్రీధర్ గుండెల మీద స్టెత్ పెట్టి పరిక్షిస్తుంటే తనలో ఏదో చలనం ప్రారంభమైంది. ప్రతి రోజూ మెడికల్ కాలేజిలో ఎంతో మంది రోగులను, యితరులను తాకినా కలగని ఏదో, ఏదో హృదయస్పందన, మధుర స్పందన కలిగింది స్వప్నలో. ఆమె చేతులు వణికిపోతున్నాయ్. తన ముందుండేది వొక రోగి మాత్రమే అని అనుకోలేక పోతోందామె.

‘పెంచలాయ్య! వెళ్లి deep freeze లోని (Ice) ఐస్ తీస్కోన్రా” అంది స్వప్న. ఆజ్ఞ అందుకుంటూనే పరిగెత్తాడు పెంచలయ్య.

స్వప్న కూర్చొని శ్రీధర్ ముఖాన్ని తేరి చూస్తోంది “ఎంత నిర్మలమైన మొఖం బావది. కానీ కళ్లే ఎప్పుడూ దీనంగా, కన్నీరు కారుస్తున్నట్లే వుంటాయ్. కొన్నిసార్లు తెగజోకులు వేసి నవ్విస్తాడు. అప్పుడు చూడాలి ఆకళ్లలోని వెలుగు!. ఆ వూరంతా దీపాలు వెలిగించ వచ్చేమో ఆ వెలుగుతో. అదే మాట బావతో అంటే” నిజమైన వెలుగు ఈ లోకానికి యేసుక్రీస్తు ప్రభువే. ఆయన నాలో వున్నందుకు నా కళ్లలో వెలుగు నీకు కనబడ్తోందేమో. మీరు లోకమునకు వెలుగు అని కూడా యేసుప్రభువు వారన్నారు....” అని మళ్లీ సువార్త చెప్పబోతే, తాను కళ్లెర్రచేస్తూ ‘మళ్లీ మత ప్రచారం నా దగ్గరే మొదలు పెట్టావా? Daddy కి చెప్పమంటావా?” అని బెదిరిస్తే “ఇది మతం కాదు మార్గం” అంటూ నసుగుతూ మౌనం వహించే వాడు. దొరికిన ప్రతి అవకాశం ప్రభుని గూర్చి చెప్పడానికే తాపత్రాయ పడే వాడనే విషయం గుర్తుకు తెచ్చుకొంది స్వప్న.

శ్రీధర్ మూల్గుతున్నాడు. Jesus! Jesus! అని కలవరిస్తున్నాడు. మధ్యమధ్యలో ‘స్వప్న’, ‘స్వప్న’ అని కలవరిస్తున్నాడు. స్వప్న ఉలిక్కిపడింది. బైబిల్ ప్రక్కనే శ్రీధర్ Personal డైరీ వుంది. వద్దు, వద్దు, యితరుల వ్యక్తిగత విషయాలు వారి ప్రమేయం లేకుండా తెలుసుకోవడం సభ్యతకాదనుకుంటూనే అతని డైరి తీసి చదవడం ప్రారంభించింది. చదువుతోంటే ఆమె కన్నీరు ఆగడం లేదు.

తన పట్లగల ఇంత ప్రేమ ఎలా గుండెల్లో దాచుకున్నాడో అని ఆశ్చర్యపోయింది. గుండెల్లో దాచుకున్న ఆ అగ్నిగోళం అతన్ని లోలోపలే ఎలా దహించింది, తన మీద ఎటువంటి ప్రేమ మమత లేకుండా చేయమని, ఈ మానసిక చిత్రవధ నుండీ తప్పించమని యేసుప్రభువును ఎలా వేడుకుంటున్నదీ, ఎన్నెన్ని ఉపవాస ప్రార్థనలు చేస్తున్నదీ వ్రాసుకున్నాడు. తన తల్లి పోలికలున్న తన మరదలు స్వప్న అంటే తనకు ప్రాణమని, కానీ తాను యేసుక్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించినందున అన్యురాలైన ఆమెపట్ల తాను ఆకర్షింపబడినా తన మనసును వ్యక్తం చేయలేనని, తనను ఆదుకొని పెంచి పోషిస్తున్న మేనమామ భుజంగరావ్‌గారికి ఎంతమాత్రం ద్రోహం తలపెట్టలేనని, ఆయన, ఆయన కుమార్తె రక్షింపబడాలని ప్రార్థిస్తున్నానని వ్రాసుకున్నాడు. పెళ్లై స్వప్న

అత్తగారింటికి వెళ్లి పోయింతర్వాత తన జీవితానికి అర్ధమేలేదని, కనీసం తనను చేసుకోకపోయినా ఆమె కళ్లముందు కనిపిస్తున్నంతసేపు ఎంతో ఆనందంగా వుంటుందని, ఆమె వెళ్లిపోయింతర్వాత ఏదో వొక రూపంలో, తనను మోటర్ బైక్ ప్రమాదంలోనో ఏదో వొక రీతిగా పరలోకంలోనికి దేవుడు చేర్చుకోవాలని , తనకు జీవించాలనే ఆశ ఎంత మాత్రమూ లేదని, కానీ విశ్వాసులు ఆత్మహత్య ఎంతమాత్రం చేసుకోగూడదు కాబట్టి ఆత్మహత్య జోలికి పోవడం లేదని తనలో చెలరేగుతున్న చిత్రమైన భాద తనను తీవ్రమైన depression కు గురి చేస్తోందని Pastor Sam తో, Counselling తన కెంతో సహాయపడిందని, Pastor Sam వొక విలక్షణమైన వ్యక్తి, తను ఆత్మీయ తండ్రి అని ఆయనను గూర్చి బోలెడు ప్రశంసలతో ఎన్నెన్నో విషయాలు వ్రాసుకున్నాడు.

'పరిశుద్ధ విధానంలో వొక వ్యక్తిని భార్యగా ఆశించడంలో తప్పులేదని, అయితే అది దేవుని చిత్తానుసారం వుండాలని, 'అడుగుడి మీకివ్వబడునని' చెప్పిన ప్రభువు నమ్మికతో ప్రార్థిస్తే ఏదైనా అనుగ్రహిస్తాడని, ఏమైనా చేయగలడని ఆయనకసాధ్యమైందేదీలేదని పాస్టర్ Sam చెప్పాడని, ఎటువంటి వారైనా పరిశుద్ధాత్మ శక్తి వలననే సాతానును జయించగలరని' ఆయన చెప్పినట్లు వ్రాసుకున్నాడు.

"పక్షులు మన తలలపై ఎంతో ఎత్తులో నుండైనా ఎగరకుండా మనం చేయలేము కానీ అవి మనతలలో గూళ్లు పెట్టి గుడ్లు పెట్టకుండా చేయగల శక్తిని దేవుడు మనకిచ్చాడు గదా!" అనే సూక్తిని కూడా వ్రాసుకున్నాడు. దాదాపు అక్కడక్కడా ఆ Dairy అంతా దాదాపు చదివేసింది స్వప్న.

"అమ్మా! ఐసు కరిగిపోతుందమ్మా" అన్న పెంచలయ్య మాటతో ఉలిక్కిపడి డైరీ పెట్టేసింది. ఐసుతో treatment యిస్తుంటే నుదుటి మీద ఏదో చల్లగా తగలడంతో మెల్లగా కళ్లు తెరిచాడు శ్రీధర్. ఎదురుగా వున్న స్వప్నని చూసి బలవంతంగా లేవడానికి ప్రయత్నించి విఫలుడై మంచం మీదే కూలబడ్డాడు.

"నీవెందుకు నా room లోనికొచ్చావ్ స్వప్నా? Please వెళ్లిపో. సార్‌కు తెలిస్తే నన్ను shoot చేసి పారేస్తాడు తుపాకితో, లేదా ఇంట్లో నుండి నన్ను తరిమేస్తాడు. నీకు పెళ్లయ్యే వరకైనా నేనిక్కడుండే భాగ్యానికి నన్ను దూరం చేయకు స్వప్నా!" అని ఏడుస్తున్నాడు శ్రీధర్. శ్రీధర్ తన మేనమామ భుజంగరావ్‌ను 'సార్' అనే పిలుస్తాడు. (సశేషం)



## ఆదర్శదాంపత్యం

### పరస్పర సర్దుబాటు (Mutual Adjustment)

ఇద్దరు నూతన వధూవరులు క్రొత్తగా సంసారాన్ని ప్రారంభించారు. వంటింట్లో టిఫెన్ ప్రిపేర్ చేస్తూ కొత్త వధువు పెళ్లిలో తనకు మేనమామ బహుకరించిన ట్రాన్సిస్టర్‌లో తన కిష్టమైన కర్ణాటక సంగీతం పెట్టుకొని వినసాగింది. ఇంకా ముసుగుతన్ని పడుకున్న వరుడు ఉలిక్కిపడి చేచి వచ్చి ట్రాన్సిస్టర్‌లో తన కిష్టమొచ్చిన పాశ్చాత్యసంగీతాన్ని పెట్టుకున్నాడు. అతనికి కర్ణాటక సంగీతమంటే కర్ణకఠోరం. దాంతో భార్యకు కోపం వచ్చి తిరిగి తనకిష్టమొచ్చిన కర్ణాటక సంగీతం స్టేషన్ పెట్టుకొంది. దాంతో వారిద్దరిమధ్య 3రోజులు మాటలు కరువయ్యాయ్. 4వ రోజు వంటింట్లోకి వెళ్లిన వధువు తన భర్త ఇష్టాన్ని ఘనపరచాలని అతనికిష్టమైన పాశ్చాత్య సంగీతాన్ని గట్టిగా పెట్టి వినిపించసాగింది. దాంతో భర్త ఎంతో నొచ్చుకొని వెళ్లి భార్య కిష్టమైన కర్ణాటక సంగీతానికి ట్రాన్సిస్టర్‌లో స్టేషన్‌ను మార్చాడు. దాంతో వారి మధ్య కోపతాపాలు సమసి పోయాయ్.

ఆదర్శదాంపత్యం విజయవంతంకావాలంటే భార్యాభర్తలు ముందు తమ ఇష్టాలు తీర్చుకోవడానికి ప్రయత్నించడం కాదుగానీ ఎదుటి వారి ఇష్టాయిష్టాలు తీర్చడానికి ప్రయత్నించాలి. ఎదుటివారి ఇష్టాలను గౌరవించడమే కాకుండా వారి బలహీనతలను కూడా (మన దృష్టిలో) ప్రేమతో మనం భరించి సర్దుకుపోగలగాలి. అన్ని విషయాల్లో పరస్పరం ఎవరో వొకరు తగ్గి మనం ఎదుటి వారిని భరించి సర్దుకుపోగలగాలి. (కొలస్సై 3:12-15) (ఫిలిప్పి 4:4-5) (1పేతురు 4:8).

## మీ ధర్మ సందేహాలు - వాక్య సమాధానాలు

*ప్రశ్న : ఒకడు క్రీస్తును స్వరక్షకుడునిగా అంగీకరించింతర్వాత వానికి బాప్తిస్మమివ్వడానికి వొక సంవత్సరమైనా వేచివుంటే మంచిదనుకుంటాను?!*

సమాధానం : **పెంతెకోస్తుదినాన రక్షింపబడిన 3 వేల మందికి అపొస్తలులు వెను వెంటనే బాప్తిస్మం యివ్వలేదా? (అపొ.కార్య 2:41). రక్షింపబడిన జైలరు కుటుంబానికి ఆదినమే పౌలు సీలలు బాప్తిస్మమివ్వలే (అపొ.కార్య. 16:16-34)**

**రథంలో వెళ్తు వాక్యం విని, రక్షింపబడి అదే సమయంలో రథాన్ని ఆపుచేసి ఐతియోపీయుడైన నపుంసకుడు, సువార్తికుడైన ఫిలిప్పు ద్వారా బాప్తిస్మం పొందలేదా? (అపొ.కార్య. 8:26-40).**

# సత్యసాక్ష్యాలు



## మధ్యప్రదేశ్‌లో ప్రభుని పరిచర్యనుబట్టి జైలుపాలైన సీనియర్ I.A.S. అధికారి - ప్రవక్త, దైవజనులు శాంతవర్ధన్‌గారి నెరవేరిన ప్రవచన వాక్కులు

## గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో ఇవ్వబడిన బహిరంగ సాక్ష్యం



నాపేరు వెంకట్రావ్ పౌలోస్. నా సతీమణి మాజీ లోక్‌సభ డిప్యూటి స్పీకర్ G.D. స్వెల్ గారి బంధువు. మేఘాలయ రాష్ట్రానికి చెందినది. నేను మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో సీనియర్ I.A.S. ఆఫీసర్‌గా, ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా పనిచేసి దేవుని పిలుపు ననుసరించి నా ఉద్యోగానికి రాజీనామ చేసి మధ్యప్రదేశ్‌లోని **సంజయ్ కోయిలా నగర్** అనే చోట చర్చిని, హాస్టల్‌ను నెలకొల్పి దేవుని సేవ చేయుచున్నాను.

దైవజనులు మహా ప్రవక్తయైన డా॥ శాంతవర్ధన్‌గారు నాకు నా బంధువైన ప్రముఖ విద్యావేత్త. ఖమ్మం జిల్లాలో Tribal B.Ed కాలేజి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ దయాళ్‌గారి ద్వారా చిరపరిచితులు. నా నిమిత్తం, నా పరిచర్యనిమిత్తం ఎంతగానో ప్రార్థిస్తూ వారి ద్వారా సలహాలు పంపేవారు. నేను ఫోన్‌చేసేవాన్ని.

నేను మధ్యప్రదేశ్‌లో పెద్ద ఎత్తున Peace Meetings పేర సువార్త సభలు జరిపాను. అక్కడ B.J.P. ప్రభుత్వమున్నది. కొంత మంది మత ఉన్మాదుల గుంపులు, క్రీస్తు విద్వేషకులు నామీద పగపట్టి నాపై మత మార్పిడికేసులుపెట్టి పట్టణంలో పెద్ద దుమారము చెలరేగదీయగా నేను ఆంధ్రప్రదేశ్ వెళ్లిపోతిని. కానీ శాంతవర్ధన్‌గారు ప్రార్థించి నీవు ధైర్యంగా నీ పట్టణానికి వెళ్లు. దేవుని చిత్తం నీ ద్వారా నెరవేరవలసివుంది. పారపోకు. దాగకు. దేవుడే నీకుతోడు. అయితే నీవు 3 రోజులు జైల్లో పరిచర్యచేయుటకు దేవుడే నిన్ను పంపుతున్నాడు. నేను కూడా సువార్త సేవ నిమిత్తం వొకప్పుడు వొక అరబ్బు దేశంలో బంధించబడి జైలులో వేయబడ్డాను. ప్రభువు నన్ను ఆశ్చర్యంగా సింహము నోట నుండి ఆశ్చర్యకరంగా తప్పించాడు. లేకుంటే షరియా చట్టం క్రింద బంధింపబడిన నేను 10 సం॥లు అక్కడి జైల్లో గడపాల్సినవచ్చేది. అలాగే మీరు 3 రోజుల్లో విడుదల పొందుతారు. జైల్లో దేవుడు మిమ్ముల్ను బలంగా పరిచర్యలో వాడుకుంటారు. మీమీద పెట్టిన అన్యాయపు కేసు కొట్టివేయబడ్తుందని ధైర్యం చెప్పి ఫోన్‌లో ప్రార్థన చేసి పంపారు.

నాకు తెలిసిన ప్రజాప్రతినిధులతో నాపై ఏ కేసు లేదని కపటంగా చెప్పిన పోలీసువారు నేను Anticipatory bail సకాలంలో పొందకుండాచేసి నన్ను అఖస్మాత్తుగా arrest చేసి ముందు పోలీస్‌స్టేషన్‌కు తర్వాత జైలుకు తరలించారు. మా సంఘ సభ్యులందరూ ఎంతగానో రోదించి కన్నీటి ప్రార్థనలు చేశారు. జైలు బయట నన్ను విడిపించేందుకు పలు ప్రయత్నాలు చేసి విఫలమైన నా సతీమణి ఆత్మ పూర్ణులైన దైవజనులు శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేయగా వారామెను ఆదరించి ఫోన్‌లో ప్రార్థించగా ఆమె పరిశుద్ధాత్మాభిషేక ఆదరణను పొందుకున్నది.

పౌలు, సీలలను దేవుడెందుకు జైలు కప్పగించాడు? (అపొ.కా.16). జైలరు కుటుంబాన్ని రక్షించడానికే గదా? అలాగే జైలులో దేవుని పరిచర్య నిమిత్తమే 3 రోజలు మీ వారు జైలులో వున్నారు. ఎంతమాత్రం భయపడకండి. దేవునికే మహిమ కలుగుతుందని చెప్పి ఓదార్చారు.

అలాగే జైలులోవున్న 3 రోజలు నేను ఖైదీలకు సువార్త చెప్పడం ప్రారంభించగా 50 మంది ఖైదీలు జైలులో రక్షింపబడి యేసుప్రభుని నమ్మి తమకు బాప్తిస్మం యిప్పించాలని జైలరును లిఖిత పూర్వకంగా కోరారు. దాంతో జైలరు అదరిపోయాడు. ఈ కాగితాన్ని పై అధికారులకు, ప్రభుత్వానికి పంపితే నా ఉద్యోగమే వూడిపోతుందన్నాడు. 3 రోజుల తర్వాత జయజయ ధ్వనులతో ప్రభుని మా సంఘమంతా స్తుతిస్తుండగా విజయవీరునిగా జైలు నుండీ బయటికొచ్చి వెంటనే శాంతవర్ధన్‌గారికి ఫోన్‌లో జరిగిన విషయమంతా వివరించాను. వారు చెప్పినట్లే నా మీద విరోధులు అన్యాయంగా బనాయించిన కేసు కూడా కోర్టులో కొట్టివేయబడింది. విరోధులు ఈ విషయంలో ఎంతగానో సిగ్గుపరచబడ్డారు. కానీ యింకా హృదయంలో పగ, ప్రతీకారాలతో వారు రగిలిపోతున్నారు వారు. ప్రార్థించండి. మా మధ్యప్రదేశ్ ప్రాంతానికి శాంతవర్ధన్‌గారు వచ్చి గొప్ప సభలు జరిగించాలని ఆహ్వానించడానికి మేము దంపతులిద్దరం వచ్చాం. ముందుగానే ప్రభుత్వ అనుమతని కూడా తీసుకుంటాం. శాంతవర్ధన్ దంపతులు మమ్ముల్నెంతో ప్రేమించి సన్మానించారు. ఇంతగొప్ప దైవజనుని నడిపింపులో వున్న మీ ఎల్షద్దాయ్ సంఘ సభ్యులెంతో ధన్యులు.

శాంతవర్ధన్‌గారికి మేఘాలయ, అస్సాం, త్రిపురాలలో కూడా సభలు జరిపించాలని మా ద్వారా, యితరుల ద్వారా అనేక ఆహ్వానాలు అందుతున్నాయ్. ప్రస్తుతం వారు నాగాలాండ్, మణిపూర్ రాష్ట్రాలకు త్వరలో వెళ్లనున్నారు. ఆ ప్రాంతంలో వున్న మా మిత్రులు, పాస్టర్లు వారికి తప్పక సహకరించునట్లు మేము వారికి కబుర్లు పంపుతున్నాం. మా నిమిత్తం దైజనులు శాంతవర్ధన్ దంపతులు, మీ ఎల్షద్దాయ్ సంఘ సభ్యులంతా యింకా నిరంతరం ప్రభుని ప్రార్థించాలని మా విన్నపం. ప్రభువు మిమ్మును దీవించునుగాక!

ఇట్లు ప్రభువునందు

వెంకట్రావ్ పౌలోస్ I.A.S. (రిసైన్డ్) వారి సతీమణి స్వీటి.



## 2. దైవజనుడు చెప్పిన రీతిగా బంగారు కమ్మ 2 నెలల తర్వాత దొరికింది

నేను ముస్లిం కుటుంబాన్నుండి వచ్చాను. నా పేరు జన్నాబీ. నా కూతురు చిన్నప్పుడు మెదడువాపు వ్యాధితో చనిపోతుంటే ఎవరో చెబితే కోమాలో వున్న బిడ్డను యిక డాక్టర్లు బ్రతకదన్నందున ఎల్షడ్దాయ్ చర్చిలో భోదించుచున్న శాంతవర్ధన్‌గారి పాదాల వద్ద పెట్టి బ్రతికించమని కోరగా ఆయన ప్రార్థించి ప్రసంగం కొనసాగించారు. వారి ప్రసంగం ముగియగానే నా బిడ్డకోమా నుండి లేచి స్వస్థపడింది. ఆమెకిప్పుడు పెళ్లై సంతానం కూడా కలిగింది వారి ప్రార్థనలతో. అందుకే నేను యేసుప్రభుని నమ్ముకొని వారి వద్ద బాప్తిస్మం కూడా తీసుకొని ఎల్షడ్దాయ్ చర్చికి క్రమంగా వెళ్తున్నాను. ఉదయాన్నే ఇంటిముందే దోసెలు పోసి అమ్మి పొట్టపోసుకుంటున్నాను.

ఒకరోజు నా బంగారు చెవి కమ్మ చెవి నుండి వూడిపోయి ఎదురుగా వున్న కాలువలో పడిపోయింది. ఎంతవెదకినా దొరకలేదు. కష్టార్జితంతో కొనుక్కున్న బంగారు వస్తువు పోయిందే అని ఎంతో దుఃఖపడ్డాను.

కానీ చాన్నాళ్లకు తర్వాత శాంతవర్ధన్‌గారు అన్నయ్య దగ్గరికొచ్చి ప్రార్థన చేయించుకోగా ఆయన ప్రార్థించి నీకాకమ్మ ఏనాటికైనా దొరికి తీరుతుందిపో అని పలికారు. ఆయన అలా అన్నారంటే తప్పక దొరికి తీరుతుందని నమ్మి వెళ్లాను. అప్పటికే ఆ కమ్మపోయి 2 నెలలై పోయింది. రోజూ ఆ కాలవను శుభ్రం చేస్తూనే వున్నారు. కానీ ప్రవక్త చెప్పిన మాట తప్పిపోదని మాకు బాగా తెలుసు. లేకుంటే వూరికినే వారు ప్రార్థించి వెళ్లమంటారు. కాబట్టి ఆరోజు కాలవ శుభ్రం చేసే అతన్ని శ్రద్ధగా వూడ్చి చూడు చెవికమ్మ దొరుకుతుందని చెప్పగా అతడు చీపురుతో కాలువ శుభ్రం చేస్తుండగనే ఆ కమ్మకాలవలో నుండి ఎక్కడి నుండో ఎగిరొచ్చి పడి దొరికింది. నా ఆనందానికి అంతేలేదు. మా వీధి వాడంతా జరిగిన అద్భుతాన్ని గూర్చి సాక్ష్యమిచ్చి యిప్పుడు సంఘంలో కూడా బహిరంగ సాక్ష్యమిచ్చి దేవుని మహిమ పరుస్తూ ప్రార్థించి ప్రవచన వాక్కు పలికిన శాంతవర్ధన్ అన్నయ్యకు మనసారా వందనాలు చెప్పి కానుక సమర్పిస్తున్నాను. – శ్రీమతి జాన్నాబి, గుంటూరు.



## 3. కాశీ యాత్రలో యేసు ప్రభుని కృపతో మరణం నుండీ తప్పించబడ్డాము

నేను నిష్ఠగల ఆర్యవైశ్య కులానికి చెందిన వ్యాపారిని. కానీ శాంతవర్ధన్‌గారి T.V. కార్యక్రమాలు చూడ్డానికి అలవాటు పడి తప్పనిసరిగా ప్రతినెల 2వ శనివారం రాత్రి All Night Prayer కు వెళ్లి వారి ప్రార్థనలతో ఎన్నో మేళ్లు పొందాను. నాకు ఆరోగ్యం లభ్యమైంది. వారి ప్రార్థనల ద్వారా నాకుమారునికి B.Tech సీటు దొరికింది. నా వ్యాపారం అభివృద్ధి చెందింది.

కానీ మా కుటుంబమంతా కాశీ యాత్రకు బయల్దేరి అక్కడ వొక ఆటో రిక్షాలో మేమందరం వెళ్తుండగా ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించాలని మా ఆటోవాడు ఆటోను ప్రక్కకు వంచగా ఆ ఆటో రెండు టైర్ల మీదనే సర్కస్ ఫీట్ వలె చాలా దూరం విచిత్రంగా నడిచింది. మేమా ఘోర ప్రమాదంలో నశించి వుండేవారమే. కానీ శాంతవర్ధన్‌గారి దేవా! మా యేసయ్య రక్షించు అని కేకలు వేశాము. మాకు ఆ దేవుడు ఆ అపాయము వాటిల్లకుండునట్లు కాపాడి తిరిగి క్షేమముగా మా పట్టణం చేర్చారు. దేవునికే మహిమ. ఆ మహిమగల దేవుని దైవజనుడు శాంతవర్ధన్‌గారు నిత్యం మా కోసం చేసే ప్రార్థనలే మమ్మును రక్షించాయ్. – శ్రీ పాపారావ్, పిడుగురాళ్ల.



## 4. మరణపడక నుండి విడుదల

మా గృహములో నేను మాత్రమే రక్షించబడ్డాను. నేను, నా భర్త కుటుంబం మేము అన్యుల కుటుంబం నుండి వచ్చాము. 'అద్భుతఘడియ' T.V. కార్యక్రమాల ద్వారా ఆకర్షించబడి ఎల్షడ్దాయ్ చర్చిలో రక్షింపబడి బాప్తీస్మం పొంది దైవజనులు శాంతవర్ధన్‌గారి ద్వారా మేము ఎన్నెన్నో మేళ్లు పొందుకున్నాం. ముఖ్యంగా యిటీవల మా తండ్రిగారు తీవ్రమైన గుండె నొప్పితో హాస్పిటల్‌లో చేర్చబడ్డారు. ఆయన గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే నరాలు పూర్తిగా కొవ్వు పట్టి రక్తప్రసరణ జరగడం భారమైపోయి గుండె బహు నిదానంగా కొట్టుకుంటుందని గుండెకు రక్త ప్రసరణ జరగడం లేదని ఏ క్షణాన్నైనా గుండె ఆగిపోవచ్చునని వైద్యులు పరిశీలించి I.C.U. లో వుంచి చెప్పారు. ఎంతోకాలంగా మా కుటుంబ రక్షణ నిమిత్తం ప్రార్థిస్తున్నాను. నా తమ్ముని ప్రార్థనలకై ఎల్షడ్దాయ్ చర్చికి తీసుకొని పోవడాన్ని బట్టి అతనికి దేవుడు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా ఒక ట్రాన్స్‌పోర్ట్ ఆటో రిక్షాను అనుగ్రహించడం ద్వారా ప్రభుని మహిమను రుచిచూసి యేసుప్రభుని అంగీకరించి, రక్షించబడి శాంతవర్ధన్‌గారిద్వారా బాప్తీస్మం కూడా పొందాడు. ఈ సమయంలో మా తమ్ముడు శాంతవర్ధన్‌గార్కి ఫోన్ చేయమని చెప్పగా శాంతవర్ధన్‌గారు ఫోన్‌లోనే ప్రార్థించి ఆస్పత్రిలోని మాతండ్రి చెవి దగ్గర ఆ ఫోన్ పెట్టించి ఫోన్‌లోనే రక్షణ ప్రార్థన చేయించి 'మీ నాన్న బ్రతుకుతాడు. ఈ స్థితికేవలం ఆయన రక్షణ

నిమిత్తం వచ్చిందని' చెప్పి ప్రార్థించగా మూడవ రోజే వైద్యులు ఆయనను తిరిగి పరిశీలించి ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో వున్నాడని కనుగొని విశ్రాంతి నొంది హాస్పిటల్ నుండి విడుదల చేశారు. వృద్ధుడైన మా తండ్రి యిప్పుడు తిరిగి ఉద్యోగం చేసుకోవడం కేవలం యేసుప్రభుని మహిమ. శాంతవర్ధన్‌గారి ప్రబలమైన ప్రవచనా ప్రార్థనల ప్రభావ నెరవేర్పు అని చెప్పక తప్పదు. దేవికిం మహిమ! అడుగడుగునా ప్రార్థనల ద్వారా ఆదుకొంటున్న దైవజనుని కుటుంబమునకు వందనములు. – శ్రీమతి పద్మజానాయుడు, గుంటూరు.

## 5. అరణ్యములో ఆపదలలో పరిరక్షణ – స్వస్థత



నేను నెల్లూరు జిల్లాలోని అటవీశాఖలో ఫీల్డ్ మీద పనిచేయుచున్నాను. దైవజనులు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా, T.V. కార్యక్రమాల ద్వారా ఆకర్షితురాలనై యేసు ప్రభుని అంగీకరించి బాప్తీస్మం కూడా పొందాను. అడవిలో వారి నిరంతరాయ ప్రార్థనలను బట్టి దేవుడు నన్ను అనేక అపాయముల నుండి తప్పించాడు. ఆశ్చర్యకరంగా వారి ప్రార్థనల ద్వారా నా మరదలికి ఎదురైన విపత్తు వారం రోజులలో తొలగిపోయింది. నా ఏకైక కుమార్తెకు గుంటూరు కాలేజీలో Free సీట్ అనుగ్రహించాడు. మేమిద్దరం తీవ్రంగా జబ్బు పడినప్పుడు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా దేవుడు మాకు సంపూర్ణ స్వస్థతను కలుగజేశాడు. 6నెలల పాటు జీతాలు రాకుండినా మేము వారి పరిచర్యకై కానుకలు పంపడం ద్వారా దేవుడు ఆ కరువు కాలంలోనే అద్భుతంగా పోషించాడు. – శ్రీమతి కుమారి వెంకటగిరి.

## 6. అవమాన అగ్ని నుండి తప్పించబడ్డాం



నేను, నా భర్త, నా కుటుంబం ఎల్షద్దాయ్ చర్చిలో చేరినప్పటి నుండి దినదినం క్రీస్తులో స్థిరపరచబడ్తూ శాంతవర్ధన్ అయ్యగారి దంపతుల ప్రార్థనల ద్వారా ఎంతగానో అనేకసార్లు వివిధ మేళ్లను పొందాము. నేను, నా కుమార్తె ఎల్షద్దాయ్ సంఘములో సంఘ సభలలో పాల్గొనుచు సంగీత పరచర్య ద్వార సేవ చేయుచున్నాము. శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా నా కుమార్తెకు సీట్ వచ్చినది. B. Pharmacy అయినా సీట్ వచ్చినది. అయినా కొన్నివేల రూపాయలు మేము నిర్ణీత సమయంలో కట్టాల్సివచ్చింది. చేతిలో చిల్లిగవ్వలేదు. ఆ సమయంలో ఏమి చేయాలో తెలియక శాంతవర్ధన్‌గారి దగ్గరికెళ్లి ప్రార్థన చేయిఞచుకన్నాము. ఈ మూడు రోజుల్లోనే మీకు కట్టాల్సిన ఫీజు సొమ్ము ఆశ్చర్యకరంగా లభ్యమవుతుంది. లేకుంటే నన్ను వచ్చి కలవండి అని ఘంటాపదంగా వారు ప్రార్థించి చెప్పారు. వారు అలా మాటయిస్తే జరిగితీర్తుందని మా ప్రగాఢ నమ్మకం. ఆశ్చర్యకరంగా చివరిరోజు బ్యాంకులో ఆ కాలేజి అధ్యక్షులే మా వారిని కలుసుకొని మీ అమ్మాయి ఫీజు నేనే కడ్తాను. Scholarhsip వచ్చిం తర్వాత మీరు నాకు యివ్వవచ్చునని చెప్పి ఆయనే ఆ ఫీజంతా చెల్లించేయడం మమ్మల్నెంతో ఆనందాశ్చర్యాలకు గురిచేసింది. నా భర్త అనాలోచితంగా యితరులు తీసుకున్న లక్షలాది రూపాయలు అప్పుకు హామి సంతకం పెట్టారు. వారు బాకీ తీర్చలేకపోవడంతో నా భర్త ఆ డబ్బులు కట్టాలని నోటీసులు వచ్చాయి. చివరికి అరెస్ట్ వారెంట్ వరకు వచ్చింది.



శాంతవర్ధన్‌గారు ప్రార్థించి నేను యేసునామంలో ఈ అరెస్ట్ వారెంట్‌ను కొట్టేస్తున్నాను వెళ్లండి అని పలుకగా ఆ కేసును హై కోర్టులో కొట్టేయడం జరిగింది. ఇలా తీవ్రమైన ఒత్తిడులలో, ఆపదలలో అయ్యగారి ప్రార్థనలు, ఆదరణ పలుకులు లేనట్లైతే మేము ఏమైపోయేవారమో! ఇటువంటి గొప్ప దైవజనుని వారి సతీమణిని, మా కొరకు ప్రార్థించే ప్రార్థనా కావలి కర్తలుగా దేవుడుంచినందుకు దేవునికే స్తోత్రములు. – శ్రీమతి వినోలియా హరిబాబు, గుంటూరు.

## 7. ఆగిన స్కాలర్‌షిప్ తిరిగి విడుదల చేయబడింది

మా చెల్లి రీటా శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా B. Pharmacy ర్యాంక్‌లో పాసై M. Pharmacy లో Free seat పొంది విజయవంతంగా చదువుతోంది. యేసునామంలో నీకు ప్రత్యేక స్కాలర్‌షిప్ కూడా విడుదల చేస్తున్నానని శాంతవర్ధన్‌గారు ముందే ప్రకటించారు. కాని యిప్పుడు సంవత్సరాంతములో నీకు Scholarhsip యివ్వబడదని నా చెల్లికి వర్తమానం వచ్చింది. ఆమె ఎంతో ఏడ్చుకుంటూ నాకు ఈ విషయం ఫోన్ చేయగా నేను ఆమెను ఓదార్చి శాంతవర్ధన్ అంకుల్ ప్రార్థనా పూర్వకంగా చెప్పిన ఏ మాటలు కూడా



యింతవరకు పొల్లు పోలేదు కదా! ఏడ్పుమాని విశ్వాసంతో అంకుల్ ఎప్పుడో పలికిన శుభ వాగ్దానాల ప్రవచనా పలుకుల మీద దృష్టిపెట్టి స్తుతించు అని ఓదార్చాను. తిరిగి శాంతవర్ధన్ మామయ్యగారితో ఈ విషయం చెప్పి ప్రార్థన చేయించాను. ఫలితంగా ఎంతమాత్రం రాదని తలచిన స్కాలర్‌షిప్ అద్భుతంగా దేవుడు మా చెల్లికి విడుదల చేసి యిచ్చాడు. దేవునికే సమస్త ఘనతా ప్రభావములు ! – శ్రీమతి రంజిత జేకి, విజయవాడ.

## 8. గొప్ప స్వస్థత

మేము అన్యుల నుండి రక్షించబడ్డాము. ఎల్షద్దాయ్ చర్చిలో ఎంతగానో బలపడి నేను పరిశుద్ధాత్మను పొంది పరిచర్యలో సహకరించుచు ప్రభుని సాక్షిగా జీవించే కృప ఈ సంఘములోనే దేవుడు శాంతవర్ధన్ అయ్యగారి దంపతుల ప్రార్థనల ద్వారా నన్ను స్థిరపరచారు. అయ్యగారి ప్రార్థనల ద్వారానే నా ఏకైక కుమారుడు రక్షించబడి తన జీవితాన్ని ప్రభుని సేవకు సమర్పించుకుని

బైబిల్ కాలేజీలో చదువు చున్నాడు. నా ఏకైక కుమార్తె టీనేజ్ అనురాధ సైతం రక్షించబడి 2010 జనవరి 1వ తారీఖునాడు శాంతవర్ధన్ అయ్యగారి దగ్గర బాప్తీస్మం కూడా పొందింది. ఆమెకు అయ్యగారు 'ఆనీ రోడా' అని నామకరణం చేశారు. నా భర్తను కూడా దేవుడు ఆయన చేయుచున్న Automobile Business లో కూడా బాగా దీవించారు. ఈ రీతిగా మాకుటుంబమంతా రక్షించబడింది.

కాని యిటీవల క్రిస్మస్ రోజు ముందు భయంకరమైన యినుపరేకు కాలులో కోసుకొని పోవడం వలన విస్తారమైన రక్తం పోయి నొప్పి, బాధలతో నేను అల్లాడు చుండగా క్రిస్మస ఆరాధనలకు నేను రాలేక ఎంతో భాదతో విలవిలలాడ్తూ ఫోన్‌లో అయ్యగారితో ప్రార్థన చేయించుకోగా 'దేవుడు నిన్ను ముద్దున్నాడు. దేవుని స్వస్థతా ప్రభావం నీలో విడుదల చేస్తున్నాను' వచ్చే ఆదివారం నీవు స్వస్థపడి ఆరాధనకు వచ్చి సాక్ష్యమిస్తావ్' అని పలికారు. ఆ ప్రార్థన ద్వారా తక్షణం నొప్పి తొలగిపోయి ఎంతమాత్రం నడవలేని స్థితిలో వున్న నేను స్వస్థపడి అయ్యగారు ప్రార్థించి పలికినట్లే దేవుని మందిరంలోనికి వచ్చి సాక్ష్యమిస్తున్నాను. దేవునికే మహిమ. ప్రభునికి కోటానుకోట్ల స్తోత్రములు. ప్రార్థించిన అయ్యగారికి హృదయపూర్వకమైన వందనములు. – శ్రీమతి భారతి బుజ్జిబాబు, గుంటూరు.

**గమనిక : స్థలాభావం వలన అనేక సాక్ష్యాలు ప్రచురించలేకపోతున్నందుకు విచారిస్తున్నాం – ఎడిటర్**

## అద్భుతఘడియ యౌవన భాగస్థుల పథకము ADHBUTHA GHADIYA YOUNG PARTNERS PLAN

**శ్రీ/కుమారి**.........................................................................................

**భాగస్థుని పుట్టిన తేది :**

**భాగస్థుని పూర్తి పేరు :**.........................................................................................

**భాగస్థుని చిరునామా: (తల్లిదండ్రుల పేర్లతో సహా)** .........................................................................................

.........................................................................................

**పిన్‌కోడ్** ......................................**టెలిఫోన్**.........................................................

**ఇ–మెయిల్ :** ......................................................................**భాష**...........................................

**ప్రార్థన విన్నపము :**

**1.** .........................................................................................

**2.** .........................................................................................

**3.** .........................................................................................

**ఈ పథకమునకు నేను ప్రమాణపూర్వకంగా మొత్తం రూ.**..................................... **/- నా కుమార్తె / కుమారుని నిమిత్తము పంపెదను. మీరు ఒప్పుకొనిన మొత్తము రూ. 2000/– లేక అధికముగాను పంపవచ్చును.**

**దాతలు : మీ బిడ్డ రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో సహా పరిచర్యకోసం** Good News Messengers **పేర బ్యాంక్ డ్రాఫ్టుతీసి ఈ పత్రం నింపి మాకు పంపండి.** US/Rest of the world USD 300 (It can be paid in instalments) Those who reside abroad may kindly contact santhavardhan@yahoo.com

**మీరు ఈ మొత్తమును చెల్లించిన తరువాత కూడా యింకా యౌవన భాగస్థుల పథకము కొరకు మీ విరాళములను పంపవచ్చును.**

గమనిక : **(1)** దీనిని పూర్తిచేసిన తరువాత ఈ చిరునామాకు పంపండి **బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, **గుడ్‌న్యూస్ మెసెంజర్స్, ఎల్షద్దాయ్ చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – 522 004.** (A.P.) ఇండియా

**(2)** ఈ పథకము కొరకైన మీ చెక్కులు డి.డి.లు క్రాస్ చేయబడి, Good News Messengers పేరుకు చెల్లునట్లుగా తీసి రిజిష్టర్ పోస్టులో పంపవలెను.

**(3)** విదేశాలలో వున్నవారు Western Union ద్వారా కూడా ఫోన్ చేసి మీ పైకము పంపవచ్చును.

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను." – జెకర్యా 4:7.



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్ గారు

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

## కెనడాదేశయాత్ర II

అమెరికాకు వెళ్లిన ప్రతిసారి నేను కెనడాకు వెళ్లేవాన్ని. అక్కడ్నుండి మళ్లీ అమెరికాలో ప్రవేశించేవాన్ని. ఆ సందర్భంలో కెనడాలోని U.S. ఇమ్మిగ్రేషన్‌వారు పలువిధ ప్రశ్నలతో సతాయించేవారు. నాకు చాలా కోపమొచ్చేది. పూర్తిగా నిండిపోయిన పాత రెండు పాస్‌పోర్టులను కూడా వారి ముందు పడేసి నేనెప్పుడైనా యిన్ని దేశాలు తిరిగినా ఎక్కడైనా Over stay చేశానేమో, నిబంధనలు అతిక్రమించానేమో చూసుకోమని సవాలు విసిరేవాన్ని. I.R.S. వారు ఎంతడబ్బుయిచ్చారు నిన్నాహ్వానించిన churches వారు అని ఆరాతీసేవారు. నేనెక్కాల్సిన విమానం కదిలిపోయే సమయం ఆసన్నమవుతున్నా ఓపిగ్గా వారి కన్ని వివరాలిచ్చే వాన్ని. అరే! నీ దగ్గర మేక్సిమం లిమిట్ 10 వేల డాలర్లు డబ్బులు, చెక్కులైనా లేవే అని ఆశ్చర్యపోయేవారు వారు అన్ని బట్టలు, బుక్కులతో సహా చెక్‌చేసి.

తర్వాత తెలిసింది నాకు కొందరు అమెరికాలో వీసా అయిపోయినవారు ఒకటి రెండు రోజులు పొరుగుదేశంలో తలదాచుకొని తిరిగి అమెరికాలో రీ ఎంట్రీకి పాల్పడి వీసా పొడిగింపుకు యిలాంటి ప్రయత్నాలు చేస్తారని అయినా వారు Car లో బార్డర్ దాటి వస్తారు గానీ దర్జాగా విమానంలో ప్రయాణిస్తే సులువుగా చిక్కిపోరా? కొంతమంది ఆంధ్రులే కోటానుకోట్ల రూపాయలు సంపాదించారు విదేశాల నుండి. ఆ కళ (Art) నాకు అబ్బలేదు. అలా సంపాదించిన వారిలో మంచి భక్తిపరులు, దైవ సందేశకుల కన్నా ఎక్కువ యుక్తిపరులు, అతిశయోక్తులు పలికే అభ్యర్థించే వారే ఎక్కువగా వున్నట్లు గ్రహించాను నేను.

ఒకామె నా భర్త చనిపోయింతర్వాత నేను ఎడ్లబండి మీద తిరిగి సేవచేస్తున్నానని తానే చెర్నకోల పట్టుకొని ఎడ్లబండినడుపుతూ కరపత్రాలు పంచే ఫోటో తీసి అమెరికా వారికి పంపితే వారు వేగమే కొన్ని లక్షలు విలువచేసే Van కొనిచ్చి యింకా ఎన్నెన్నో సహాయాలుచేశారు. ఆమె ఈ విషయం నాతో స్వయంగా చెప్పింది.

ఆంధ్రప్రదేశ్‌లోనే కోటానుకోట్ల రూపాయల సాంఘిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఖర్చుపెట్టిన వొక దైవజనుడు సైతం మొట్ట మొదట అమెరికా వెళ్లినప్పుడు 'నేను ఎంత సేపు మాట్లాడ్తున్నానో నాకు తెలియదు. ఎందుకంటే నాకు వాచిలేదు. మీరే నాకు గుర్తు చేయాలి time' అన్నాడట. దాంతో ఆయనపై విరాళాల వర్షాలు కురిశాయట. తర్వాత దేవుడు ఆయనకు అనేకమంది సహాయకులను లేపాడు. ఈ కథలు ఎంతమాత్రం నిజమో, కాదో నాకు తెలియదు కానీ, ఇవన్ని చెప్పిన వారు నాకు హితవు చెప్పడం ప్రారంభించారు.

ఇక్కడుండే దొరల కంటే కూడా నీవు యింత Tip top గా కనబడ్తూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే వాళ్లు నీకేమిస్తారు? నీవు చేయాల్సింది ప్రసంగాలు వారి ముందు నీవు అతిదీనంగా పెద్దగా కనిపించాలి. దర్జాగా కనబడకూడదనే వారు కాదు Decent Begging అని ప్రేమతో సూచనలిచ్చేవారు.

నీవు మన Seminar లోనికి speaker దొరగారిని వెంట బెట్టుకొని వెళ్లి mini-tape recorder కొనుక్కున్నావట. అతడు నీ దగ్గర బాగా డబ్బులున్నాయని, నీవు ఇండియాలో పెద్ద షావుకారివని అనుకుంటున్నాడు. మీ ఇంట్లో వంటమనిషి (chef or cook) వుందని చెప్పావట. అంట్లు కడిగే పనిమనిషికూడా వుందని చెప్పావట. ఇక్కడ అమెరికా వారిలో మహా ధనవంతుల ఇంట్లోనే వంటపనిచేసేవారుంటారు. నీ ప్రవర్తనతో నీ వంతా చెడగొట్టుకున్నావు సహోదరా అని వ్యాఖ్యానించేవారు. నాకు మతిపోయేది.

నేను ప్రపంచ జూద కేంద్రమైన Lasvegas కు సేవకు వెళ్తూ బైబిల్ సంచి తగిలించుకొని మోటా బ్రీఫ్‌కేస్ తీసుకొని విమానంలో అడుగుపెడ్తుంటే వొక తెల్లదొర నా బరువైన brief case ఎత్తి కేబిన్‌లో పెడ్తూ 'full of dollars to play?' (నీ పెట్టినిండా యిక్కడ జూదం ఆడడానికి డాలర్లతో నిండివున్నట్లుందే అని ప్రశ్నించాడు. నాకు చాలా నవ్వొచ్చింది. దాన్ని విప్పి చూపాలనిపించింది. దాంట్లో బనియన్లు, డ్రాయర్లు, పంచెలతో పాటు చాలా చాలా పుస్తకాలున్నాయ్. అయితే వూరికే నవ్వి వూరకున్నాను.

ఇండియాలో కూడా ప్రజలు పై వేషమే చూస్తారు. ఒకసారి రైల్లో పై బెర్తుమీద బన్యన్, పంచెతో ముడుచుకొని పడుకున్న నన్ను Railway Ticket examiner పొద్దున్నేలేపి ticket అడిగాడు. నేను కళ్లు నులుముకుంటూ నాకు రైల్లోని క్యాంటీన్‌లో coffee తేవడానికి మావాడు వెళ్లాడని, వాని దగ్గర టికటుందని చెప్పాను. ఆ T.C. నన్ను అనుమానదృక్కులతో చూస్తూ 'ఏమయ్యోవ్! నేను మళ్లీ వస్తా ticket చూపించాలి. తప్పించుకో లేవు' అని పలుకుతూ ప్రక్క కంపార్ట్‌మెంట్‌లోనికి వెళ్లిపోయాడు. నేను లేచి బాత్‌రూంలోనికి వెళ్లి గడ్డం గీసుకొని, పల్లుతోముకొని, పలుమార్లు ముఖానికి Soap రుద్ది, కాలకృత్యాలు తీర్చుకొని Tiptop గా సఫారి సూట్‌వేసుకొని, makeup చేసుకొని నల్లకళ్లజోడు (Cooling glasses) తగిలించుకొనివచ్చి క్రింద seat లో కూర్చొని మా వాడు తెచ్చిన Coffee త్రాగుతూ వుండగా T.C. మళ్లీ వచ్చాడు. అతడు నన్నెంత మాత్రం గుర్తుపట్టలేదు. పైగా 'Goodmorning

Sir!' అని నన్నే wish చేశాడు. మా వాడు ticket యిస్తే సంతకం చేసి వెళ్లిపోయాడు సావధానంగా.

మనుషులు పైవేశం చూస్తారు. దేవుడు అంతరంగాలను చూస్తాడు. (1సమూయేలు 16:7). అందరూ దేవుని ఆత్మచేత నింపబడ్డవారు కాదుగదా?! అందుకే సగటు మనుషులందరూ మనం పలికే తీపి మాటలను బట్టే మనలను అంచనావేసి బోల్తా పడ్తుంటారు.

'నీకు అనాథల hostel వుందా?' అని అడిగేవారు. అప్పట్లో hostel లేదు కాబట్టే 'లేదని' చెప్పేవాన్ని. ఏదో గొంతులో, గుండెలో అడ్డుపడేది అబద్ధమాడాలంటే, అతిశయోక్తులు చెప్పాలంటే. నీవెన్ని సంఘాలు స్థాపించావని లెక్కడిగే వారు. ఒకడు ప్రకాశం జిల్లాలో Physically Handicaped హాస్టల్ నడుపుతున్నానని Europe లోని వొక Handicaped woman ఆస్తంతా తీసుకోవడమే గాక ఆమెచేత కోట్లరూపాయలు అక్కడ వసూలు చేయించి India కు తెప్పించుకొని కోట్లాదిరూపాయల స్వంత ఆస్తిని సమకూర్చుకున్నాడు. ఆమె అకస్మాత్తుగా ఇండియాలోని అతని అడ్రసుకు వచ్చి చూస్తే హాస్టల్‌లేదు గీస్టల్‌లేదు. అందుకే ఆ కాలంలో (20 సం॥ల క్రితం) ఎక్కువ మంది భారతీయ సువార్తికులను తెల్లవారు మోసగాళ్లగానే అనుకునేవారు. అక్కడ నుండి కోట్లు కొల్ల గొట్టుకుని రాగలిగిన వారు అక్కడ అమెరికా వారిని ఆకర్షించడానికి ఎన్నో గిమ్మిక్కులకు పాల్పడేవారు.

లేదా వారు ఏర్పాటుచేసిన సంఘాలలో చేరి మమేకమై వారి సిద్ధాంతాలను ఇండియాలో ప్రచారం చేస్తూ వారి ప్రతినిధులుగా చెలామణ అవుతూ కాలేజీలు ఆస్పత్రులు, హాస్టళ్లు, పొలాలు, భూములు యిలాంటివన్నీ వారి ద్వారా సమకూర్చుకున్నారు. నేడు వారికి వెండి బంగారాలు కోకొల్లలున్నాయ్. కానీ పరిశుద్ధాత్మ శక్తి, ప్రభావాలు మాత్రం కలిగిలేరు. ఒకప్పుడు పేదరికంలో వున్నాయిప్పుడు ధనమధికమైన తర్వాత ఆ శక్తిని పోగొట్టుకున్నారు. కానీ నిజఅపొస్తులులైన పేతురు, యోహాను భక్తులు ఏమంటున్నారో, ఏం చేశారో చూడండి.

**" వాడు వారి యొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారి యందు లక్ష్యముంచెను. ၊ అంతట పేతురు – వెండి బంగారములు నాయొద్ద లేవుగాని నాకు కలిగినదే నీ కిచ్చుచున్నాను; నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడుపుమని చెప్పి! వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములును చీలమండలును బలము పొందెను.၊ వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడ దేవాలయములోనికి వెళ్లెను".** (అపొ.కార్య 3:5–8)

**"యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును నరుల కష్టముచేత ఆ యాశీర్వాదము ఎక్కువకాదు"** (సామె 10:22)

**ధనము హెచ్చినా దాని లక్ష్యపెట్టవద్దన్నాడు మన ప్రభువు** (కీర్తన 62 : 10)

ధనమెక్కువైనా కష్టమే. తక్కువైనా కష్టమే. అందుకే వొక భక్తుడిలా ప్రార్థించాడు

**"దేవా, నేను నీతో రెండు మనవులు చేసికొనుచున్నాను నేను చనిపోకముందు వాటిని నాకనుగ్రహింపుము; వ్యర్థమైన వాటిని అబద్ధములను నాకు దూరముగా నుంచుము. పేదరికమునైనను ఐశ్వర్యమునైనను నాకు దయచేయకుము. తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము. ఎక్కువైన యెడల నేను కడుపు నిండినవాడనై నిన్ను విసర్జించి – యెహోవా యెవడని అందునేమో లేక బీదనై దొంగిలి నా దేవుని నామమును దూషింతునేమో"** (సామె 30:7-9).

మన శ్రీమంతుడైన దేవుడు సుఖముగా జీవించుటకు సమచస్తము ధారాళంగా దయచేసేదేవుడు (1తిమోథి 6:17). అయితే కొందరు ధనమధికమైనప్పుడు దేవుని విడిచి ధనంలోనే లక్ష్యముంచినందునుబట్టి విశ్వాసాన్ని కోల్పోయి తమ్మును తాము పొడుచుకున్నారు చూడండి (1తిమోతి 6:6–10). ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలం. సంతుష్టిసహితమైన భక్తి గొప్పలాభసాధకమై యున్నది.

అయినా మొదట్లో ధనసంబంధమైన విషయాల్లో దేవునితో సైతం విచిత్రంగా వాదించేవాన్ని. Iam a rebal from the begining even after salvation. చివరివరకూ యిలాగే దేవునితో పోరాదేవాడినిగా వుందునేమో!

"పరలోకంలో బంగారు వీధులెందుకయ్యా! ఆ బంగారు కొంచెం పీకి క్రిందికి పడేయ్ మాకు. ద్రవ్యము అన్నిటికీ అక్కరకు వస్తుందని బైబిల్లో వుంది గదా? మేం సేవ చేయాలన్నా, సౌఖ్యంగా బ్రతకాలన్నా డబ్బు అవసరం గదా?' అని దేవునితో వాదించేవాన్ని మొదట్లో. కానీ మనలేమిలోనే దేవుని పొలంలో విత్తనం విత్తనిదే మనం మంచి కోతను కోయలేమని తర్వాత నిదానంగా ఆత్మ నేర్పిన సత్యాలను అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం ద్వారా గ్రహించాను. ఈ విషయాల్లో నా భార్య ఎంతో నాకు నేర్పింది. సారెపతు విధవరాలి గుర్తుచేసేది. లేమిలోనే దేవునికి దేవుని సేవకు దేవుని బిడ్డలకు, పేదలకు మనమివ్వాలని నన్ను పిరకొల్పేది **"కన్నీళ్లు విడుచుచు విత్తువారు సంతోషగానముతో పంటకోసెదరు. పిడికెడు విత్తనములు చేత పట్టుకొని యేడ్చుచు పోవు విత్తువాడు సంతోషగానము చేయుచు పనలు మోసికొనివచ్చును"** (కీర్తన126:5–6). అమెరికా, కెనడాలలో వున్నా నేను చేయించుకోలేదు.

అమెరికా, కెనడాలలో వున్నా నేను Hair cut చేయించుకోలేదు. నా బస దగ్గర్లోని ఒక పెద్ద Hair dressing shopలో అడిగితే 25 డాలర్లు వసూలు చేస్తామన్నారు. మన లెక్కలో అప్పట్లో 500 రూపాయలేమో. నా గుండె గుభేలు మంది. ఇండియాలో అయితే అప్పుడు క్రాపుకు ఏపాతికో, ముప్పై రూపాయలిచ్చేవాన్ని మంగలికి. ఇక్కడ క్షౌరానికి యింత ఖర్చుపెట్టడానికి ఇష్టంలేక నేనే అద్దంలో చూసుకొని చెవుల మీద వ్యాపిస్తున్న వెంట్రుకలను జాగర్తగా యిరుప్రక్కలా కత్తిరించుకునేవాన్ని. మీసాలు కత్తిరించుకోవాలంటే భయం. ఏ చిన్న పొరపాటు జరిగినా మీసాలన్నీ తీసివేయాల్సొస్తుంది. నాకు పేడి మూతి అంటే అసహ్యం. అమెరికా వారిలో 90 శాతం మందికి మీసాలు ఇష్టముండదనిపించేది నాకు.

సరే భక్తసింగ్‌గారు కెనడాలో వున్నప్పుడు కూడా hair cut లాంటి చిన్న చిన్న విషయాల్లో కూడా దేవున్నడిగేవాడట. సరిగ్గా దేవుడు చెప్పిన షాపుకు వెళ్లి సువార్త చెప్పేవాడట. నేను ఇండియాలో వున్నప్పుడు కొత్తగా రక్షింపబడి పెళ్లి చేసుకున్నప్పుడు

Haircut కోసం వొక మంగలిషాప్ కెళ్లి హెయిర్ కట్ చేయమన్నాను. అప్పుడు నాకు చాలా వొత్తైన జుట్టుండేది. దాన్నెంతో ప్రేమించేవాన్ని నేను. మంగలి అతి త్వరలోనే నా జుట్టు కత్తిరించి ముగించాడు. కానీ నేనతనికి సువార్త చెప్పడం ముగియలేదు. అందుకే యింకా నాకు జుట్టు తక్కువ చేయమన్నాను. అతడు 'సార్ మీకిక జుట్టు కొంచెం తగ్గించినా ఏ మాత్రం బాగుండదు' అన్నాడు. ఎందుకంటే జుట్టు కత్తిరించుకోవడానికి వచ్చిన వేరే వారింకా బెంచీమీద కూర్చొని కనిపెడ్తున్నారు.

"ఇది నా జుట్టయ్యా! బాగున్నా లేకున్నా నిదానంగా యింకా వెంట్రుకలన్నీ బాగా కత్తిరించు అతి నిధానంగా అని అతడికి చాలా టైమ్ తీసుకొని సువార్త చెప్పడం ముగించాను. అతడు ప్రభుని గూర్చి సమ్మతించాడు. కానీ నాతల దాదాపు బోడిగుండైంది. బయటికొచ్చి రిక్షా ఎక్కి, రిక్షా తొక్కుతున్న అతనితో కూడా సువార్త చెబుతూ ఇంటికి పోతుండగా నన్నెరిగినవారు సైకిళ్ల మీద ఎదురొచ్చి నన్ను చూచి, చూడనట్లు చూసి మొఖం త్రిప్పుకొని రివ్వున సాగిపోయారు. నాకు చాలా కోపం వచ్చింది. అంతకు ముందైతే బజారులో నన్ను చూస్తూనే సైకిల్ దిగి బహువినయంగా నమస్కరించి పలకరించేవారు. ఇప్పుడు వీరికేమైంది వీరికి? నేనేంతప్పుచేశాను వారిపట్ల అని సతమతమవుతూ ఇంటిముందు ఆగేసరికి నా భార్య బయటికి రాబోతూ దూరం నుండి నన్ను చూస్తూ గుర్తుపట్టలేక మా వారు బయటికి వెళ్లారు. మళ్లీరండి!' అంది. సూర్యరశ్మి కళ్లపై ఆనకుండా కళ్లపై చెయ్యి పెట్టుకొని దగ్గరకొచ్చి నన్ను చూసిన కొత్త పెళ్లికూతురు నన్ను గుర్తుపట్టి విరగబడి నవ్వసాగింది. ఎందుకంటే నా trade mark ఎత్తైన వొత్తైన జుట్టు మాయమై దాదాపు గుండుగా మారింది నాతల. అయినా జుట్టు మళ్లీ మొలుస్తుందిలే. జుట్టుపోయినా ప్రభుని కార్యం జరిగింది గదా అని సంతోషించాను.

కెనడాలోని ఒక చిన్న చర్చిలో 3 రోజులు నాకోసం ఉజ్జీవ సభలు ఏర్పాటుచేశారు. అది పేద చర్చి. నల్లవారు, తెల్లవారు వున్నారు. బయటి ప్రజలు ఆ 3 రోజుల ఉజ్జీవ సభలకు వచ్చి చెవులు రిక్కించుకొని నా సందేశాలు ఎంతో శ్రద్ధగా మరీ విన్నారు. నా ప్రసంగాలను, ఎంతగానో ప్రశంసించారు. నా హోటల్ గదికి ఎన్నో ఫోన్లు వచ్చాయ్. మొదటి రోజు ప్రసంగం అయిపోగానే కొందరు ఉదయాన్నే నా బసకొచ్చి కౌన్సిలింగ్‌కు personal గా కలుస్తామని appointment కూడా తీసుకున్నారు. ఆ చర్చి పాస్టర్ బిల్‌గారు వారి కుటుంబం నన్నెంతగానో ప్రేమించి ప్రోత్సహించేవారు నేనంటే పడిచచ్చేవారు ఎందుకో మరి! అంతా కేవలం దేవుని కృప!

అందులో వొకామె ఉదయం 10 గంటలకు వచ్చి నన్ను నా హోటల్ గదిలో కలిసింది. నేనా సమయంలో hair cutను గూర్చి ఆలోచిస్తున్నాను. ఆమె అందరు అమెరికా, కెనడావారిలా గోధుమ రంగు కలర్‌లోలేదు. ఆమె రంగు, ముఖవర్చస్సు అంతా ధవళవర్ణంగా వేరుగా వున్నాయ్. ఆమెకు 35 ఏండ్లుంటాయేమో, బహు సౌందర్యవతి.

'నేను గ్రీసుదేశస్థురాలిని. నాకొక కూతురు పుట్టింతర్వాత నా త్రాగుబోతు వ్యభిచారి భర్త నన్ను వదిలేస్తే ఎంతో కష్టంతో కెనడా ఇమ్మిగ్రేషన్ సంపాదించుకొని వచ్చి యిక్కడ Beutician గా పనిచేస్తూ నా కుమార్తెను పోషించుకొంటూ college చదివించుకుంటున్నాను. కానీ నేనెంతో ప్రేమించి, నా బిడ్డను నా రక్తస్వేదం కారుస్తూ అన్నీ కొనిస్తున్నా, కాలేజిలో చదివిస్తున్నా ఆ పిల్ల, నన్ను నిరంతరం ద్వేషిస్తుంటుంది' అన్నది ఎంతో దిగులుగా. 'నీ పేరేమిటి? మీ దేశంలో మీ వూరేంటి? అని అడిగాను.

గ్రీసు దేశంలోని ఏథెన్సు మా స్వస్థలం. అక్కడ త్వరలో ఒలింపిక్ పోటీలు జరుగుతాయ్. దానికి వెళ్లాలని నా కూతురు ఉబలాటపడ్తోంది. నాకెంత మాత్రం ఇష్టంలేదు. నా పేరు సూజన్' అంది.

అరే! ఏథెన్సును గూర్చి అపోస్తలుల కార్యాలు గ్రంథంలో కొన్ని ముఖ్యమైన సంగతులు వ్రాయబడ్డాయ్ ఇంతకీ నీ పేరు సూజనా? very sweet name. బైబిల్లోనాకు నచ్చిన పేర్లలో పెర్సిస్, సూజన్. జెరూషా లాంటి పేర్లు కొన్ని వున్నాయ్. బాంబేలో వొక Income Tax కమీషనర్ చిన్న కూతురికి 'పెర్సిస్ ప్రియాంక' అని నామకరణం చేశాను. ఇప్పుడా అమ్మాయి పెళ్లి కూడా అయిపోయుంటుందేమో, నేను ఎవ్వరితో continuous contact పెట్టుకోను. అదే నా గొప్ప బలహీనత, ఈ నాటికి దాతల లిస్ట్ ఎక్కువ కాకపోవడానికి అది వొక కారణమనుకుంటాను. నిరంతరాయంగా అందరితో contact continue చేసే ఓపిక, పనిచేసే సిబ్బంది నావద్దలేవు. ప్రస్తుతానికి మాకొక చర్చి వున్నా mostly అద్దె ఇంట్లోనే వుందా చర్చి. విజయబాబు గారు, నిర్మల్‌గారనే ఇద్దరు పై పదవులలో వున్న వారు నేను లేనప్పుడు చర్చిని నమ్మకంగా చూసుకొంటూ ఆర్థిక అక్కరలు కూడా వారే చూస్తుంటారు. వారు నాకు రెండుకళ్లు, భుజాల్లాంటివారు. మోషే చేతులు ఎత్తిపట్టిన అనుచరుల్లాంటివారు (నిర్గమ 17:10-13) అన్నాను.

ఇంకా ఏదేదో పిచ్చాపాటిగా మాట్లాడ్తూ "నీ కూతురు ఏథెన్స్ తిరిగి వెళ్లటానికి కారణం ఆమె తండ్రిని కలుసుకోవాలనే ప్రగాఢ వాంఛ ఆ పిల్ల హృదయంలో దాగివుండడమే" అన్నాను నేను ఆమె కళ్లలోనికి సూటిగా చూస్తూ. ఆమె స్థంభించి పోయింది. తెల్లని ముఖం మరింతగా పాలిపోయింది. "ఇవన్నీ మీకెలా తెలుసు! మీరు సామాన్యులు కాదు. మీరొక ప్రవక్త. అసలు నిన్నటి రోజు మీరు మీటింగ్‌లో నన్ను వుద్దేశించే మాట్లాడ్తున్నారనిపించింది నాకు. ఇంతవరకూ నిజంగా మీరు మాట్లాడినట్లు ఎవ్వరు మాట్లడగా నా జీవితంలో నేను వినలేదు" అంది ఆశ్చర్యంగా.

"నిజమేనా?' అని అడుగుతూ ఇండియాలో మా చర్చిలో గట్టిగా మాట్లాడినందుకు జారిపోయిన సభ్యులను తలపోసుకొంటూ నాలో నేనే ఆలోచిస్తూ నవ్వుకోవడం ప్రారంభించాను. ఒక యవ్వన విధవరాలి కూతురుకు మా చర్చిలోనే వివాహం జరిగించాం. ఆమె త్రాగుబోతు భర్తకోసం ఎంతగానో ప్రార్థించి ఉద్బోధించాం. అయినా ఆమె భర్త చనిపోగానే చర్చిలోని అన్యులైన ధనిక స్త్రీల ఇళ్లను

రహస్యంగా దర్శించి తన గృహంలోనే తాను ప్రార్థనలు జరిగించి ప్రవచనాలు చెప్పి యింకా మారని తమ భర్తలను మార్చగలనని ఎన్నెన్నో మెరమెచ్చు మాటలు చెప్పి వారి డబ్బు నాశించి కొందరిని మాయచేసి తమవద్దకు ఆకర్షింప జేసుకొంది. నేను ఆమెను పేరు పెట్టి చర్చిలోనే గద్దించాను. నాకుండే గొప్ప బలహీనతే అది. తేనె పూసిన కత్తివలె తియ్యతియ్యని మాటలు చెప్పి తడిగుడ్డతో గొంతుకోసే కపటోపాయాలు తెలియని వాన్ని. అయినా మనం కొన్ని విషయాల్లో పాముల వలె వివేకంగా వుంటూ, పావురములవలె నిష్కపటంగా వుండాలన్న వాక్యం చూపి నా భార్య నన్ను హెచ్చరించేది (మత్తయి 10:16). నేను ప్రతిగా క్రింది వాక్యాలను ఆమెకు చూపి వాదించేవాన్ని.

**"నాలుకతో ఇచ్చకములాడు వానికంటె నరులను గద్దించువాడు తుదకు ఎక్కువ దయపొందును"** సామెతలు 28:23

**"లోలోపల ప్రేమించుటకంటె బహిరంగముగా గద్దించుటమేలు. మేలును కోరి స్నేహితుడు గాయములు చేయును. పగవాడు లెక్కలేని ముద్దులు పెట్టును"** సామెతలు 27:5-6.

తమ జీవితాల్లో మన పరిచర్యలో జరిగిన అద్భుతాలను గూర్చి బహిరంగ సాక్ష్యమిచ్చిన వారు సైతం 'అహంతో' ఏవో ప్రలోభాలకు యితర వ్యర్థ అతిశయాలకు లొంగి అతికొద్దిమంది సంఘానికి దూరమయ్యారు. వారు ప్రభునికి చెందినవారు కాదు కాబట్టి వారు వెళ్లి పోయారు. వారు సోకరాని జొన్న గింజలు.

వారు ఎప్పుడూ తమను పాస్టర్ గారు పొగుడ్తూ నేవుండాలనుకుంటారు. దైవజనుని గద్దింపును ఏమాత్రం సహించలేరు. ఈ క్రింది వాక్యాన్ని నమ్మి వారు జీవించరు.

**" నీతిమంతులు నన్ను కొట్టుట నాకు ఉపకారము. వారు నన్ను గద్దించుట నాకు తైలాభిషేకము. నేను అట్టి అభిషేకమును త్రోసి వేయకుందునుగాక వారి దుష్ట క్రియలను చూచియు నేను తప్పక ప్రార్థన చేయుచున్నాను"** (కీర్తన 141:5).

దేవుడు అహంకార హృదయం గల వారిని అణచి దీనులను ఆదరించి పైకెత్తుతాడు. హన్నా తన తప్పులేకున్నా యాజకుడైన ఏలీ ఆమె మధ్యం త్రాగి దేవాలయానికి వచ్చిందని తప్పుగా అనుకొని ఆమెను అనవసరంగా నిందించినా హన్నా flare up అయి ఆయనను ద్వేషించి దూషించలేదు. 'నా యేలిన వాడా!? అని ఎంతో వినయంగా అసలు విషయాన్ని బయల్పరచింది (1సమూ 1:9-20) ఘనతకు ముందు వినయం, ఆశీర్వాదానికి ముందు అణకువ వుంటాయ్.

**"చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివానియెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును. దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులై యుండుడి"** (1 పేతురు 5:5-6).

**"మహాఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు- నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించువాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారియొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను"** (యెషయా 57:15)

సంఘానికి కావలసింది ఎక్కువగా ఉపదేశకులు కాదు ఎప్పుడూ సభ్యులను కనిపెట్టుకొని వుండే ఆత్మీయ తండ్రులు కావాలి (1కొరింథీ 4:15). అంతర్జాతీయంగా సువార్త సేవలో తిరిగే నాకు వొక స్థానిక సంఘానికి కట్టుబడి వుండలేనేమో అని అనిపించేది. 'Iam a misfit to be a pastor of a single church' అనుకునేవాన్ని. అలాగే సంఘ సభ్యుల గడ్డాలు పట్టుకొని బుజ్జగించే ఓపిక, సమయం బొత్తిగా వుండేవికాదు అప్పట్లో. దానితో నేనేవొక ఆవేశపూరిత అహంభావిగా మారుతున్నానేమో భయం చుట్టుకునేది నాకు. హాయిగా దేశవిదేశాలలో ఘనంగా సువార్త భోదిస్తూ అనేక సత్కారాలందుకునే కంటే వొక చిన్న సంఘానికి కట్టుబడి ముక్కుతూ, మూల్గుతూ వుండలేక పోయేవాన్ని. ఇప్పుడైతే దేవుడు యాకోబు తుంటినరంపై దెబ్బకొట్టి మార్చినట్లు నేను కూడా విదేశీ పర్యటనలు తగ్గించి చాలా వరకు ఇండియాలోని సేవలకే కట్టుబడి వున్నాను. అయితే అనేక దేశాల్లో నేను బాప్తిస్మం యిచ్చిన వారనేకులున్నారు. ఈ దొడ్డికిచెందిన గొర్రెలు అనేకం అంతర్జాతీయంగా అక్కడక్కడా వున్నాయ్. U.A.E. లోని రసాల్ ఖైమాలో తొలి తెలుగు సంఘాన్ని D.R. John గారి సహాయంతో వారింట్లో ప్రారంభించాం. మళ్లీ గల్ఫ్ దేశాలన్ని, ఇతర యూరప్ దేశాలు, ఆగ్నేయాసియా దేశాలు తిరగాల నుంది. అంతా దేవుని చిత్తం! ప్రపంచ దేశాలన్ని తిరిగే World Pass నాకు grant అయే సమయంలో ఆపదలో పడ్డాను. Frequent Flyer పాస్‌తో చాలా ఉచిత మైళ్లు సంపాదించుకున్నా యిప్పుడవన్నీ మురిగిపోయాయ్.

నేను మౌనంగా యివన్నీ నాలో నేనే ఆలోచించుకుంటుంటే సూజన్ నన్ను నా ఆలోచనలలో నుండి కుదిపిలేపింది.

"నేను చెప్పిన మాట యదార్థంగా చెబుతున్నాను. లేకుంటే working day మా shop లో వ్యాపారాన్ని మానుకొని యిలా వచ్చేదాన్నే కాదు. మీరు, మీ మాటలు నన్నెంతగానో ఆకర్షించాయ్. You are a special preacher' అంది.

"అరెరే! నీవంతగట్టిగా చెబితే నీ మాటలు నమ్మనని ఎందుకనుకుంటున్నావ్? మా దేశంలోని కొందరు అబద్ధ ప్రవక్తీణులను గూర్చి ఆలోచనల్లో పడిపోయాను. అందరూ అలాగే స్వలాభాపేక్షతో మెరమెచ్చుమాటలు చెబుతారని నేనను. ఎందుకో మా సంఘంలో ప్రవచనాలను నేనెక్కువగా ప్రోత్సహించలేదు. ఒక పిల్ల వొత ఆత్మ ఆవహించిందని ప్రచారం చేయించుకొని తన ఇంటికీ ప్రజలను

రప్పించుకొని తప్పుడు ప్రవచనాలు చెప్పి యిప్పుడు దాదాపు తనను దేవుని పిచ్చిదానిగా మారిపోయింది.

ప్రజలకు ముఖ్యంగా ఆడవారికి ప్రవచనాల పిచ్చి చాలా వుంటుంది. దాన్ని ఆధారం చేసుకొని అబద్ధ ప్రవక్తిణులు అనేకులు వారి ధనలాభం కోసం అటువంటి అమాయకులను మోసగిస్తుంటారు. అలాంటి భక్తురాలొకామె భార్యాభర్తలను విడదీసింది. వొకప్పుడు రక్షణలేని నీ భర్తలో ఎయిడ్స్ వ్యాధి వుందని ప్రవచం చెప్పింది. అతనికి నేనే బాప్తిస్మమిచ్చాను. అతడు వెళ్లి అన్ని పరీక్షలు జరిగించుకొని తనకు ఏ H.I.V. లేక Aids వ్యాధి లేదని ఋజువుచేసుకున్నా పెద్దల పంచాయితీలో ఆమె భర్త వద్దకు వెళ్లాలని తీర్మానం చేసినా మ్రొక్కుబడిగా ఒకటి రెండు రోజులు భర్త దగ్గరకు వచ్చి తిరిగి ఆ అబద్ధ ప్రవక్తిని పురికొల్పడంతో పుట్టింటికెళ్లి పోయింది. ముఖ్యంగా పరిచర్య ప్రవచనాల మీద కంటే దేవుని వాక్యపునాది మీదే ఆధారపడాలి. అయినా యిప్పుడవన్ని ఎందుకేలే! నీ సంగతి చెప్పు' అన్నాను.

" Pastor! నా కూతురు అతిలోక సుందరి. కాలేజిలో ఎవరిమాయలో పడి మీ సభలు పెట్టించిన Pastor కూతురువలె unwedded mother అవుతుందేమోనని నాకు బెంగగావుంది. Boy friends, girl friends చిన్నప్పటి నుండీ లేకపోతే చిన్న చూపు చూసే సమాజమిది. మా దేశంలో Greek Arthrodox church నిబంధనలు కొంత కఠినంగా వుంటాయ్. ఇక్కడంతా విచ్చలవిడితనమే! నా కుమార్తె రక్షణ కొరకు ప్రార్థించండి. ఆమెను మార్చగలిగితే మీరేమడిగినా సమర్పించుకుంటాను" అంది ప్రాధేయ పడ్తున్నట్లు,

"నీవు మగవారికి కూడా haircut చేస్తావా?' అని అడిగాను. 'ఎందుకు చేయను?' ఇంకా ముఖవర్చస్సుకు చేసే ఏవేవో ప్రక్రియలను గూర్చి కూడా నాకు వివరించింది. నాకు కొంత సంతోషమైంది. "అయితే వెంటనే వెళ్లి నీ కూతురు సోఫీని తీసుకొనిరా అని ఆజ్ఞాపించాను. నేను మళ్లీ బయటికెళ్లి haircut చేసుకోవాలి. సాయంత్రం ఈ రెండోరోజు meeting కు చాలా trim గా వుండాలను కుంటున్నాను" అన్నాను ఆమెతో. ఆమెకేదో అర్థమైనట్లు తల ఆడించింది. "అమ్మబాబోయ్! అది నా మాట వింటుందా? ఎంతమాత్రం వినదు, రాదు. ఉదయాన్నే ఒక్క కాఫీ మాత్రం కమ్మగా చేసుకొని త్రాగి బయటపడి fast foods తోనే రోజంతా బయటే కాలంగడిపేసి ఏ అర్థరాత్రికో అపరాత్రికో వస్తుంది. నేను ప్రేమతో చేసే వంటలు ముట్టుకోదు. ఎన్నో రోజులుగా అవి ఫ్రిజ్‌లోబడి ఏడుస్తున్నాయ్" అని అంది కన్నీరు విడుస్తూ.

"ప్రభువు శిష్యులను గాడిదను, గాడిద పిల్లను తెమ్మని శిష్యులను పంపితే వాటి యజమానులు వాటిని తోలివ్వలేదా? అలాగే గాడిద వచ్చింది. ఇప్పుడు గాడిద పిల్లకూడా వస్తుంది. నేను పిలుస్తున్నానని చెప్పు నీకూతురుకు. ఇప్పుడామె ఇంట్లోనే వుంది పో!' అన్నాను.

"అలా జరిగితే అదొక ప్రపంచవింతే. ఆ పిల్లదొరికి నాతో వస్తే తర్వాత ఏదో మిషతో నేను లేకుండా బయటికి వెళ్తా ఆమె హృదయంలో వుండే దంతా తెలుసుకోండి" అంది సంబరపడ్తూ. కార్లో వెళ్లి అరగంటలోనే కూతురును తీసుకొనివచ్చింది.

ఆమెను చూస్తూనే నవ్వుతూ "మీ అమ్మ నిన్ను గూర్చి సరిగ్గానే చెప్పింది" అన్నాను.

తల్లివేపు కొరకొరా చూస్తూ సోఫీ "ఏమని చాడీలు చెప్పింది నాపైని" అని సూటిగా అడిగింది నన్ను.

"నీవు అతిలోక సుందరివి అని చెప్పింది. అది ఎంతైనా నిజమే!" అన్నాను ఆమె వేపు ప్రశంసాపూర్వకంగా చూస్తూ. ఆ దెబ్బతో ఆ పిల్ల చల్లబడిపోయింది. మొఖమంతా సిగ్గు అలముకొని తల్లివేపు ప్రేమగా చూసింది. బహుశా మొదటి సారి అలా చూసిందేమో అందుకే ఆనందంతో చిందులు వేస్తున్నట్లు సూజన్ 'మీకైమైనా తినడానికి ఈ lodge లో వున్న రెస్టారెంట్‌లో తెస్తానని' బయటికి పరిగెత్తింది.

నా రూంలోనే కాఫీ చేసుకునే సామగ్రి అంతా hotel వారు సమకూర్చి పెట్టారు. నాకు ఆ సరంజామా వాడి కాఫీ చేసుకోవడం సరిగా తెలియదు. 'నీవు కాఫీ భలే చేస్తావటగదా. మీ అమ్మతినడానికి ఏమైనా తెచ్చే లోపల నాకు strong coffee చేసివ్వు. మీ ఇద్దరికి కూడా చెయ్' అన్నాను. ఆ పిల్ల సంతోషంగా సమ్మతించి కాఫీ చేయడానికి సిద్ధపడింది.

"ఎందుకో మిమ్ముల్ను చూస్తుంటే నాకెంతో సన్నిహితుల్లాగా అనిపిస్తున్నారు. మీకు అన్ని చెప్పేయాలని వుంది" అని కాఫీ చేస్తూనే ఏడుస్తూ ఎన్నెన్నో విషయాలు చెప్పింది.

"మీ అమ్మ నిన్నెంతగానో ప్రేమించి నీకోసం శ్రమిస్తోందో అర్థం చేసుకో. Single parents అవస్థలు ఈ దేశాల్లో చాలా చాలానే చూస్తున్నాను. మా దేశంలో యిలాంటివి తక్కువ ప్రస్తుతానికి. తల్లి, తండ్రి ప్రేమలో ఎవ్వరి ప్రేమలు తక్కువైనా పిల్లలు rebels గా తయారవుతారు. మీ తల్లి పట్ల విరోధంగా వుండడం మాని ఏథెన్స్‌లోని మీ నాన్న కొరకు మీరిద్దరూ కలిసి ప్రార్థిస్తే దేవుడు మీ తండ్రిని మార్చగలడు. ఆయన కసాధ్యమైందేదీ లేదు దేవుని నమ్మితే మీకసాధ్యమైంది కూడా ఏదీ వుండదు. (మార్కు 9:23). మీరు తప్పక దేవుని మహిమ చూస్తారు (యోహాను 11:40) అని ఆమెకు అప్పుడు బైబిల్ తెరచి, రక్షణను గూర్చి, మారు మనస్సును గూర్చి బాప్తిస్మం అనే అంశాలతో సహా విపులంగా భోదించాను. రథంలో ఐతీయోపీయుడైన నపుంసక అధికారికి సువార్తికుడైన ఫిలిప్పు రక్షణ, యేసుప్రభువు రక్షకుడు, ఆయనను నమ్మి బాప్తిస్మం తీసుకుంటే రక్షణ అనే అంశాలన్నీ కూడా భోదించాడు కాబట్టి మధ్యలో అతడు రథాన్ని ఆపించి ఫిలిప్పుద్వారా బాప్తిస్మాన్ని పొందాడు. (అపో.కార్య. 8:26-40). కాబట్టి నేను బాప్తిస్మాన్ని గూర్చి కూడా సోఫీకి వివరించాను. వెంటనే యేసుప్రభుని హృదయంలో చేర్చుకుంటూ సోఫీ మోకరించి ప్రార్థించింది. అంతలోనే వుద్దేశపూర్వకంగానే కొంత ఆలస్యం చేసి వేడి వేడి french fries tomoto sauce తీసుకొచ్చిన సోఫీ తల్లి సూజన్ కూతురు ప్రార్థిస్తున్న వైనం చూసి పెద్దగా ఆనందంతో అరచింది. మోకాళ్లపై నుండీ లేచిన సోఫీ తల్లిని కౌగలించుకొని ముద్దులు పెడ్తూ

క్షమాణలు కోరింది. ఇద్దరూ కౌగలించుకొని  ఏడుస్తున్నారు. అఖస్మాత్తుగా యిద్దరూ పరుగెత్తుకొంటూ వచ్చినా ఇరుభుజాల మీద పడి ఏడ్వడం ప్రారంభించారు. నేను వారిని ఓదార్చాను. అఖస్మాత్తుగా సోఫీ నావైపు తిరిగి 'నాకిప్పుడే బాప్తిస్మం తీసుకోవాలనుంది" అన్నది దృఢంగా. అయితే బయట జలాశయాలన్ని ఘనీభవించి మంచు గడ్డలుగా మారిపోయివున్నాయ్. నీళ్లే లేవు. ఎముకలను కొరికే చలి.

ఒక్క క్షణం ప్రార్థించాను. నా room లోని Bath tub ను వేడి నీళ్లలతో నింపమని సోఫీకి ఆజ్ఞాపించాను. తక్షణం సూజన్ బయటికి పరుగెత్తి కార్లోదూసుకొని వెళ్లి కూతురుకు క్రొత్త బట్టలు, పెద్ద పెద్ద టవళ్లు తెచ్చింది. Hotel విశాలమైన స్నానాల తొట్టి లోనే బాప్తిస్మమిచ్చేశాను. వారి ఆనందం అవధులు దాటింది. ఈ సమయంలో పరలోకంలో యింకెంత సంతోషమై వుంటుందో అనుకున్నాను. కానీ నా Hair cut బెంగ యింకా వుంది నాకు. అంతలోనే సూజన్ బయటికెళ్లి కారు ఢిక్కిలో నుండి Hair cut సామగ్రి, యింకా ఏవేవో lotions తెచ్చి కూతురు సహాయంతో నాకు Hair cut చేయడమేగాక ముఖానికి ఏవేవో ఆవిరి, ఆమ్లాలు వేసే ప్రక్రియలు చేసి 'ఆవిరి స్నానం చేయండి యిక' అంది.

"ఎంతివ్వాలి ఈ సేవలన్నిటికీ' అని అడిగాను.

'అసలు ఏమిచ్చినా మీ ఋణం తీరదు. నా దగ్గర ఈరోజు పనికి పోలేదు కాబట్టి 130 డాలర్లే వున్నాయ్. ఇవి తీసుకోండి ' అని బలవంతంగా సూజన్ ఆ డబ్బు నాచేతిలోనికి పెట్టింది. అక్కడున్నన్ని రోజులు రకరకాల తిండి పదార్థాలు తెచ్చిపెట్టారు తల్లిబిడ్డలు. డబ్బిచ్చారు. ప్రార్థనా ప్రభావాన్ని గూర్చి ఎక్కువగా ప్రభోదించాను. సభల రెండవ రోజునే లిబర్టీ బెంపుల్‌లో వొక మహాద్భుతం జరిగింది (సశేషం).

## ఆత్మీయ సత్యాలు - ఆర్థిక దీవెనలు

ఒక రక్షింపబడిన కోటీశ్వరురాలైన విశ్వాసి వుండేది. కానీ ఆమె బహుపిసినారి. ఆమె వద్ద పనిచేసే పరిచారకురాలు జేన్ కూడా మంచి విశ్వాసి. ఆమె నిరుపేదదైనా బహు దాతృత్వ గుణము కలిగినది. ఒక రాత్రి కోటీశ్వరురాలి దర్శనంలో దేవదూతలు తనను పరలోకానికి తీసికెళ్తున్నట్లూ చూసింది. పరలోకంలో వొక పెద్ద సుందర రమ్యమైన భవనం చూసి 'ఇది నాకోసమేనా' అని ఆమె దూతలను ప్రశ్నిస్తే 'కాదు. ఇది మీ ఇంట్లో పనిచేసే పనిమనిషి జేన్' కొరకు అని దూతలు బదులిచ్చారు. నా పరిచారకకే యింతగొప్ప భవనముంటే నాకు యింకెంత గొప్ప భవనం లభిస్తుందో పరలోకంలో అని ఆమె మురిసిపోతుంటే వారు ఆమెను తీసికెళ్లివొక పూరిగుడిసె దగ్గర దింపి 'ఇది నీ కోసమే' అన్నారు. దాంతో ఆమె మండిపడ్తూ నా నౌకరుకు గొప్ప భవనమిచ్చి నాకు గుడిసెనిస్తారా? అని వారితో పోట్లాటకు దిగింది.

దానికి దూతలు 'అమ్మా! మా తప్పేమి లేదు. నీవు భూమిపై నుండి దేవుని సేవకు, పేదలకు యిచ్చిన సొమ్ముతో, సరుకులతోనే యిక్కడ నీ ఇల్లు కట్టాము. నీకే మాత్రం అన్యాయం జరగలేదు అని బదులిచ్చారట.

జాగర్త సుమా! లోభులు పరలోక రాజ్యానికి వారసులుకారు (1కొరింథీ 6:9-10). నేడే మీ డబ్బును భువిలోని దేవుని పరిచర్యలో పెట్టుబడులు పెట్టడం ద్వారా పరలోకంలో అత్యధికమేలును, ఈవులను, లాభాలను పొందమని ప్రేమపూర్వకంగా మిమ్ములను ఆహ్వానిస్తున్నాం. యేసు చెప్పెను "అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి; ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదిలి పోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మునుచేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను" (లూకా 16:9).

**నేడే మీ ధనంతో మన అద్భుత ఘడియ T.V. కార్యక్రమాలు Spansor చేయండి. ఒక Episode కు 10 వేల రూ॥లు మాత్రమే. T.V. క్లబ్ మెంబర్స్‌గా చేరి నెల నెలా మీ విరాళాలను క్రమంగా పంపండి. మన 'House of Hope' లోని అనాథ బిడ్డలలో వొకరికి నెల నెలా క్రమంగా 600 రూ॥లు పంపి వారిని పోషించండి (యాకోబు 1:27) వందనాలు (Thanks) .**

## మీరు సులువుగా డబ్బు పంపే విధానం

1. పరిచర్యకై Good News Messengers పేరు మీద Guntur లో డబ్బు చెల్లించబడునట్లు మీ వూరిలో crossed డిమాండ్ డ్రాఫ్టు తీసుకొని అది ఎందుకు చెల్లిస్తున్నారో వివరంగా వ్రాస్తూ (ఉదా: అనాథ పిల్లల పోషణకా, టి.వి. సందేశాల స్పాన్సర్‌షిప్‌కా, లేకు దేవాలయ నిర్మాణానికా, సభల నిమిత్తమా అనేవి) రిజిష్టర్డ్ పోస్టులో మా అడ్రసుకు పంపండి.
2. విదేశాలలో వుండేవారు westren union ద్వారా 'శాంతవర్ధన్' గుంటూరు అనే పేరు మీద పంపి ఫోన్ ద్వారా మాకు నంబర్ మరియు యితర వివరాలను తెలియజేయాలి.
3. On line లో డబ్బు పంపే వారు తప్పని సరిగా వాటి వివరాలు పోస్ట్‌కార్డ్ ద్వారా తెలపాలి

మా అడ్రస్ : **బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, ఎల్షద్దాయ్ చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.

*CONGRATULATIONS!* **Wedding Bells**



1. Vidhyalatha with Prasadh at Vijayawada
2. Mary Neeraja with Naveen Babu at Janga Reddy Gudem

## ప్రభువునందు మృతులు ధన్యులు

**1.** దైవజనులు ఓరల్ రాబర్ట్స్‌గారు (తుల్స-అమెరికా) **2.** శ్రీ పర్రె రాధాకృష్ణమూర్తి (గుంటూరు) **3.** శ్రీమతి మాణిక్యమ్మ (విజయవాడ) **4.** శ్రీ జానయ్య (తూర్పు కండ్రిగ) **5.** శ్రీమతి శాంతమ్మ జానయ్య (తూర్పుకండ్రిగ) **6.** శ్రీమతి సునితమ్మ (గుత్తి) **గమనిక :- పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. - ఎడిటర్.**

## 2009 డిశంబర్ – బైబిల్ క్విజ్ సమాధానాలు

**విజేతలు : (1)** శ్రీమతి S. ప్రేమలత, హైదరాబాద్ **(2)** శ్రీ B. జీవరత్నం, హైదరాబాద్

(1) కీర్తన 119:50 (2) యాకోబు 1:11 (3) దానియేలు 5 (4) దానియేలు 2:14 (5) **I** సమూ 28:15 (6) 12, ప్రకటన 21:12 (7) **I** సమూ 21:10,13 (8) స్థిరం, పుష్టికరం (9) సామె 18:18 (10) మత్తయి 6:9

## 2010 జనవరి – బైబిల్ క్విజ్ ప్రశ్నలు

**(1)** నిబంధన మందసం ఎటువంటి కలపతో తయారైంది? **(2)** కొర్బాను అనుమాటకు అర్థం? **(3)** రబ్బాని అనుమాటకు అర్థం? **(4)** ఎర్పుతా అనుమాటకు అర్థం? **(5)** ఏ వృక్షానికి 12 రకాలైన ఫలాలుంటాయి? **(6)** విడాకులు పొందిన స్త్రీ ఎవరు? **(7)** భర్తకు పండు తినిపించిన స్త్రీ ఎవరు? **(8)** ప్రధాన యాజకుని రొమ్ము మీద లేని ప్రశస్తమైన రాయి ఏది? **(9)** దాసుడికి, స్నేహితుడికి మధ్య వ్యత్యాసం ఏమిటని యేసు చెప్పారు? **(10)** కేదారు వృక్షములు ఎక్కువగా ఎక్కడ పెరుగుతాయి?

మీ సమాధాన పత్రాలు జనవరి 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు-522 004. ఇండియా.

## వధువు కావలెను

1. MCA చదివి Micro Soft Company - Washing ton USA లో Job చేస్తూ 5000 డాలర్లు సంపాదిస్తున్న యువకునికి MBA/MCA/MBBS, B.Tech Computers చదివిన కాపు క్రైస్తవ యువతి కావలెను. (Must be living in USA) (MICRO-USA).
2. B.A. చదివి ఉద్యోగం చేస్తున్న క్రైస్తవ బోయకులానికి చెందిన వరునికి తగిన విశ్వాసియైన వాల్మీకి కులానికి చెందిన వధువు కావలెను (NAIDU-BETU).
3. B.Tech చదివి SBH లో ఉద్యోగం చేయుచున్న యువకునికి దేవుని యందలి భయభక్తులు, మంచి విశ్వాసము కలిగిన క్రైస్తవ యువతి కావలెను (SBH-TAND).

## వరుడు కావలెను

1. M.A. LLB చదివి సొంత స్కూల్ కలిగిన క్రైస్తవ యువతికి విశ్వాసియైన వరుడు కావలెను. (ఎత్తు 5'.2" ) (O.S.-VZA).
2. యాదవ కులముకు చెంది M.C.A. చదివిన యువతికి యాదవ కులానికి చెందిన క్రైస్తవ వరుడు కావలెను. (NPJ - KRI).

**అత్యవసర ప్రార్థనా అక్కరలకు ఫోన్లు (0863) 2354536, సెల్ : 9848113886 పట్టుదలతో ఆసక్తిగా ప్రార్థించండి**

★ హైదరాబాద్, గుంటూరు, విజయవాడ నగరాలలో మన ప్రార్థనా మందిరాలకై విస్తారమైన స్థలము, నిధులను దేవుడనుగ్రహించునట్లు

★ త్వరలోనే శాంతవర్ధన్‌గారి కార్యక్రమాలు ఇంగ్లీష్‌లో వెలువడునట్లు

★ శాంతవర్ధన్‌గారు వారి కుటుంబ సభ్యులు, ఎల్షద్దాయ్ చర్చీల పాస్టర్లు వారి కుటుంబాలు, ఎల్షద్దాయ్ సంఘాల సభ్యులు, అద్భుతఘడియ T.V. క్లబ్ సభ్యులు, youngpartners వారి అక్కరల నిమిత్తం ప్రార్థించండి.

# బైబిల్ టీచర్

అంశం : **కొత్తవి**

కూర్పు : **డా॥ ఎమ్మెస్ ఎస్పీ శాంతవర్ధన్**





**1. క్రొత్తజన్మ** (యోహాను 3:3) ఒకడు నీటిమూలముగా ఆత్మమూలముగా జన్మించనట్లైతే పరలోకంలో ప్రవేశించలేరు. **2. క్రొత్తభోధ** (మార్కు 1:27) వినేవారికి చక్కని నిద్రననుగ్రహించే ప్రసంగాలు కాదు. పరిశుద్ధాత్మశక్తితో ప్రభావముతో వాక్యఖడ్గము చేబూని హృదయాంతరంగము లోనికి చొచ్చుకొనిపోయే దైవసందేశాలు. అద్భుతాలు, సూచకక్రియలచేత చెప్పిన వాక్య నిరూపణజరిగేదే క్రొత్త భోధ

**3. క్రొత్త కీర్తన** (కీర్తన 40:3) ఎప్పుడు మొదటి క్రిస్మస్‌ను గూర్చి పాడటం మాత్రమే కాదు. రాబోయే క్రీస్తు రాకడను గూర్చి ప్రజలను హెచ్చరించే క్రొత్త కీర్తనలు సైతం పాడాలి. **4. క్రొత్తపేరు** (ప్రకటన 3:12) నీ తలిదండ్రులు పెట్టే పేరు మాత్రమే కాదు. ప్రభువే నీకనుగ్రహించే నూతన నామం నిమిత్తం ఆశించాలి. దేవుడు 'యాకోబు' పేరును 'ఇశ్రాయేలు'గా మార్చాడు. ఆయన మన పేర్లను మాత్రమే కాదు మన బ్రతుకులను కూడా మార్చగలడు మన FATE ను సైతం ఆయన మార్చగలడు. **5. క్రొత్తమనసు** (I సమూయేలు 10:6) పరిశుద్ధాత్మ నింపుదలద్వారా నీకు క్రొత్త మనసు దయచేయబడ్తుంది. పేతురు పిరికి మనసుపోయి ధైర్య సాహసాలతో కూడిన మనసు (II తిమోథి 1:7) ఆత్మ ద్వారా అనుగ్రహింపబడింది. తన శరీర కామతృష్ణను తీర్చుకోవాలనే మనసుపోయి ప్రభునికి సాక్షిగా జీవించి ఆత్మలను సంపాదించాలనే మనసు వచ్చింది. సమరయ స్త్రీకి. అవినీతి, లోభత్వం పోయి దోచుకొని, దాచుకొనే స్వభావం పోయి పొట్టి జక్కయ్యకు వెదజల్లి, పేదలకు పంచిపెట్టే మనసు వచ్చింది.

**6. క్రొత్త సమాధి** ( యోహాను 19:41) అందరి మృతదేహాలు స్వీకరించి శిధిలం చేస్తాయి పాత సమాధులు. అయితే యిది కొత్త రకం సమాధి. యేసు ప్రభువు దేహాన్ని ఎంతమాత్రం బంధించి వుంచి శిధిలం చేయలేక పోయింది (అపొ.కార్య. 2:24, 29-32).

**7. క్రొత్తభూమి, క్రొత్త ఆకాశం** ( II పేతురు 3:13). ప్రతి విశ్వాసి క్రొత్త ఆకాశం క్రొత్త భూమికొరకు కనిపెడ్తున్నారు. (గమనిక : ఇంకా **క్రొత్త నిబంధన** (I కొరింథి 1:25), **క్రొత్త ద్రాక్షారసం** (లూకా 5:37-39, **క్రొత్త తిత్తులు** ( I దిన 13:37) అనే యింకా అనేక యితర అంశాలను గూర్చి ధ్యానించి భోదించవచ్చును.



## హాస్యవల్లరి

ఒక తలనూనె అమ్మేవాడుబజారులో నిలువబడి పెద్ద జనసమూహం ముందు ఆ నూనెను గూర్చి ప్రచారం చేస్తూ 'ఇది జుట్టు వూడకుండా చేయడమేకాదు. ఈ నూనె పూసుకుంటే మీ వెంట్రుకలు జడలవలె విస్తారంగా మొలుస్తాయ్. పొడుగవుతాయ్ అని చెబుతుండగానే అఖస్మాత్తుగా పెద్దగాలి దుమ్ము చెలరేగగా ఆ నూనె అమ్మే వాని తలమీది టోపి, విగ్గుకూడా ఎగిరిపోగా వాని బట్టతల బయట పడటంతో ప్రజలందరూ వాన్ని గేలిచేసి వాడమ్మే నూనె సీసాలు పగలగొట్టి వెళ్ళి పోయారు.

నీవు చెప్పే భోద నీ జీవితాన్నే ప్రభావితం చేయనట్లైతే వినేవారు ఎలా నీవుచెప్పే సువార్తను నమ్మగలరు?

## రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ వార్తలు

★ R.T.C. యాజమాన్యం R.T.C. కార్మికులకు 24% ఫిట్‌మెంట్ బెనిఫిట్ యిచ్చినా R.T.C. బస్‌ఛార్జీలను విపరీతంగా పెంచి వేసింది.

★ ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా నరసింహంగారు నియుక్తమయ్యారు. పాత గవర్నర్ తివారీ అవమానకరమైన పరిస్థితుల్లో రాజీనామా చేశారు.

★ జార్ఖండ్ ముఖ్యమంత్రిగా శ్రీ శిబు సురేన్ బి.జె.పి. పార్టీ తోడ్పాటుతో ఎన్నికయ్యారు.

★ క్రిస్మస్ రోజు ప్రయాణీకులతో కూడిన అమెరికా విమానాన్ని పేల్చి వేయడానికి ప్రయత్నించిన తాలిబాన్ ప్రభావిత దుండగున్ని పట్టుకొని తోటి ప్రయాణికులే సాహసంతో బంధించి పోలీసులకప్పగించారు. అమెరికా ఇంటలిజెన్స్ వర్గాల నిర్లక్ష్యవైఖరిపై అమెరికా అధ్యక్షుడు మండిపడ్డాడు.

# శుభసందేశ పరిచర్య వార్తలు, విశేషాలు

## నార్త్ ఇండియా స్టేట్ నాగాలాండ్ రాష్ట్రంలోని దిమాపూర్ నగరంలో

## శాంతవర్ధన్‌గారి బృందంతో శుభసందేశ స్వస్థత ఉజ్జీవ మహాసభలు

### నవంబర్ 27, 28, 29 తేదీలలో నాగాలాండ్‌లోని దిమాపూర్ నగర స్టేడియం గ్రౌండ్స్‌లో శాంతవర్ధన్‌గారి బృందంతో శుభసందేశ, స్వస్థత, ఉజ్జీవ మహాసభలు జరిగాయి.

### ప్రముఖుల ప్రశంసలు

ప్రముఖ దినపత్రిక (నాగాలాండ్ టైమ్స్) ఎడిటర్ శ్రీ జాఫ్రిగారు ప్రత్యక్షంగా ఈ సభలలో పాల్గొని దైవసందేశకులు శాంతవర్ధన్‌గారి ప్రసంగాలు విని సభలోనే ఎంతగానో ప్రశంసించారు. మరుసటిరోజు వారి పత్రికలో శాంతవర్ధన్‌గారి ప్రసంగ పాఠం కూడ వేసి వారిని దేవుడు వాడుకుంటున్న విధానం గూర్చి విశేషంగా ప్రశంసించి సభల ఫోటోలను ప్రముఖంగా ప్రచురించారు.

### విశేషమైన అతిథులు

నాగాలాండ్ ముఖ్యమంత్రి దిమాపూర్ సందర్శనతో ఎంతో బిజీగా వుండి కూడా దీమాపూర్ జిల్లా కలెక్టర్, మరియు జిల్లా మేజిస్ట్రేట్ (డిప్యూటికమీషనర్) రెండు దినములు సభలకు సతీసమేతంగా హాజరై సభలలో జరిగిన పరిశుద్ధాత్మ కార్యాలను చూచి పరవశించిపోయారు. ఆయన సభలో మాట్లాడ్తూ అనేక నాగాజాతుల తెగల వారు ఒక్కొక్క తెగవారు యింకొక తెగవారిని తెగనరుకుతూ తమ తెగ ఆధిపత్యానికై ఆరాటపడుతూ తాము చంపిన వారి తలలను సేకరించుకొంటు head hunters గా వుండేవారని, కాని గత శతాబ్దంలో అమెరికా, యూరప్ దేశాల నుండి వచ్చిన సువార్తికుల సువార్త పరిచర్యల ద్వారా ప్రస్తుతం నాగాజాతి ప్రజల్లో, అనేకులు Soul hunters గా మారిపోయారని వ్యాఖ్యానించారు. అటువంటి ఉజ్జీవాన్ని ప్రత్యక్ష పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా తిరిగి శాంతవర్ధన్‌గారి సభల ద్వారా కళ్లారా చూడగలుగుతున్నందులకు నేనెంతగానో ధన్యున్నని దేవుని స్తుతించి శాంతవర్ధన్‌గారిని ప్రశంసించారు.

చివరిరోజు తెల్లవారునే శాంతవర్ధన్‌గారున్న గవర్నమెంట్ సర్క్యూట్ హౌస్‌కు వచ్చి అరగంటసేపు బయటే నిలిచి వేచి వుండి దైవజనులు లోపలికి పిలిచినప్పుడు లోపలికి వచ్చి ఆయన పాదాల దగ్గర మోకరించి తమ ఆత్మనేత్రాలు తెరువబడి తాను ప్రభుని చూడగలుగునట్లు దైవజనులుగారు ప్రార్థించి దీవించమని అర్థించారు. సభలలో శాంతవర్ధన్‌గారు ప్రభుని ఆరాధిస్తుండగా సభికులందరి మీదికి పరిశుద్ధాత్మ అభిషేకం దిగి వచ్చి అనేకులు ఉజ్జీవింపబడ్డాం తానెన్నటికీ మరచిపోలేని అపురూప దృశ్యమని చెప్పారు. స్టేట్ సెలబ్రేషన్స్‌లో తాను పాల్గొన్నప్పటికీ మద్యం ముట్టుకోకపోవడం, అవినీతికి ఎంతమాత్రం తావివ్వకుండా పరిపాలన జరిగించడం కొందరికి కష్టంగా ఉందని తాను, తన కుటుంబం ప్రభునిలో యిలాగే ముందుకు కొనసాగిపోయేలా ప్రార్థించమని దైవజనుని అర్థించారు. ఢిల్లీ, అస్సాం మొదలైన నగరాల్లోని పబ్లిక్ స్కూళ్లల్లో చదువుతున్న తన ముగ్గురు బిడ్డలు తనవలె కలెక్టర్లు కానక్కరలేదని ముగ్గురు మిషనరీలుగా మరాలనేదే తన కోరిక అని చెప్పి ప్రార్థనలు చేయించుకొని శాంతవర్ధన్‌గారికి, మ్యూజిక్ డైరెక్టర్ డా॥ జేకె గారికి, నాగాజాతి విజయవీరుల వస్త్రాలను బహుకరించి గవర్నమెంట్ సర్క్యూట్ హౌస్‌లో దైవజనుల బృందానికి ఏలోటు రానీయకూడదని ఆజ్ఞాపించి కొంత కానుక యిచ్చి శాంతవర్ధన్‌గారి ఇంగ్లీష్ రచనలు, హిందీ కేసెట్లు తీసుకొని నిష్క్రమించారు. దైవజనుడు విమానంలో నాగాలాండ్ వదిలే వరకు కూడా ప్రత్యక్షంగానే వెనువెంటనే వుంటూ ప్రత్యక్ష సహాయసహకారాలు అందించారు.

### ప్రస్తుత మహా రాష్ట్ర గవర్నర్ గారి కుమారుని రాక

ప్రస్తుత మహారాష్ట్రగవర్నర్, మాజీ నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ జమీర్‌గారి కుమారుడు, మాజీ M.P. ప్రస్తుత నాగాలాండ్ M.L.A. అయిన శ్రీ అపోక్ జమీర్‌గారు కోహిమాలోని రాష్ట్ర శాసన సభలో busy గా వున్నప్పటికీ సభలను గూర్చి విని హుటాహుటిగా సతీమణితో కూడా శాంతవర్ధన్‌గారి సభలకు తరలివచ్చి పాల్గొని బహుగా సంతోషించారు. అనేకమంది యువతీయువకులు మిషనరీ సేవ చేయడానికి, చైనా, బర్మా మొదలైన పొరుగు రాష్ట్రాల్లో మిషనరీలుగా పనిచేసి హతసాక్షులుగా అవడానికి కూడా ఈ సభలలో తీర్మానాలు చేసుకోవడం చూసి అప్రతిభులయ్యారు శాంతవర్ధన్‌గారిని, డా॥ జేకె గారిని వారి బృందాన్ని వొక పెద్ద palace గా వున్న తన స్వగృహానికి ఆహ్వానించి ప్రత్యేకమైన ఆతిథ్యమిచ్చి కానుకలిచ్చి స్వంతకుటుంబసభ్యులుగా మన్ననచేసి బహుగా ఆనందించారు. అపోక్‌గారి సతీమణి దేవుడు తనకిచ్చిన లోతైన ఆత్మీయానుబావాలు, స్వస్థతలు గూర్చి దైవజనులకు చెప్ప తన కుటుంబ సభ్యులందరి నిమిత్తం తన బంధుమిత్రుల నిమిత్తం ప్రత్యేక ప్రార్థనలు చేయించుకొని బహు భయభక్తులతో అనారోగ్యంలో వున్న తన తండ్రి, బంధు మిత్రుల నిమిత్తం ప్రార్థన నూనెల సీసాలు స్వీకరించి దైవజనులను మన్నన చేసింది.

## నాగాలాండ్ మాజీ పోలీస్ ఛీఫ్ తర్జుమా

దేవుని పిలుపు ననుసరించి ప్రభుత్వ పదవికి రాజీనామా చేసి ప్రభుని సేవ చేస్తున్న శశినాగాగారు బహుబలమైన రీతిలో శాంతవర్ధన్‌గారి ప్రసంగాలను నాగా భాషలోనికి తర్జుమాచేసి తిరిగి వచ్చే సంవత్సరం తామే సభలను ఏర్పాటు చేస్తామని, ఖచ్చితంగా రావాలని శాంతవర్ధన్‌గారితో వాగ్దానం చేయించుకున్నారు.

## సభలకు విశేషస్పందన

అనేక క్రైస్తవ సంఘాల, సంస్థల నాయకులు Faith Theological College, New Life Bible College, Whithy Bible College విద్యార్థిని విద్యార్థులు అనేకమంది అధికార ప్రముఖులు సామాన్యులు హెచ్చుగా ఈ సభలలో పాల్గొని తమ గానం ద్వారా దేవుని స్తుతించి మహిమ పరచారు.

మొక్కవోని ఏకాగ్రతతో ప్రజలు దైవజనులు శాంతవర్ధన్‌గారి సందేశాలు విని ఎంతగానో ఉజ్జీవింపబడ్డారు. విశేషమైన అద్భుతస్వస్థతలు జరిగాయ్. అనేకులు ప్రభుని తమ స్వరక్షకునిగా ఈ సభలలో అంగీకరించారు.

## ఆకాశం నుండి కురిసిన పరిశుద్ధాత్మాగ్ని చెలరేగిన ఉజ్జీవ జ్వాలలు

చివరిరోజు దైవజనులు శాంతవర్ధన్‌గారు దేవుని స్తుతించి, ఆరాధించి పరిశుద్ధాత్మ కుమ్మరింపు కోసం ప్రార్థించగా విశేషమైన రీతిలో దేవుని ఆత్మ సభలలోని సభికులపై కుమ్మరింపబడగా దాదాపు ప్రజలందరూ విపరీతంగా కేకలువేసి ఏడుస్తూ తమ పాపాలొప్పుకోవడం అందరికీ దిగ్భ్రాంతి కలగజేసింది. పలు యవ్వనబిడ్డలు ఎవరో తోస్తున్నట్లు స్టేజి పైకి వచ్చి దైవజనులు శాంతవర్ధన్‌గారి చుట్టూ క్రిందపడి భయంతో వణకుతూ రోదిస్తూ తమ రహస్యపాపాలు వొప్పుకొని అపవిత్రాత్మ శక్తుల నుండివిడుదల పొంది చివరికి పరిశుద్ధాత్మ నింపుదల పొందడం కనీవిని ఎరుగని దృశ్యమని ప్రతివొక్కరు దేవుని శ్లాఘించి ప్రభునికి తమ జీవితాలను అంకితం చేసుకున్నారు.

ఆడ, మగ, పిల్లలు పెద్దలు వివిధ సంఘాలకు చెందిన సంఘనాయకులు, అధికారులు, సామాన్యులు, అన్యులు దేవుని మహిమను ఈ సభలలో కళ్లారచూసి హృదయపూర్వకంగా ప్రభుని అంగీకరించి ఉజ్జీవింపబడ్డారు.

72 గంటలు రైళ్లలో, బస్సులలో ఏకధాటీగా ప్రయాణించి మా Technical director విజ్జిగారి ఆధిపత్యంలో పాస్టర్ జాన్సన్, రమేష్‌లు విజయవాడ నుండి నాగాల్యాండ్‌లోని దీమాపూర్‌కు చేరారు. శాంతవర్ధన్‌గారు, జేకీగారు తర్వాత వచ్చారు. ఈ కార్యకర్తల సేవలు అమోఘం.

సభలైన తర్వాత కూడా అదనంగా వొక దినం దీమాపూర్‌లోనే గడిపి స్థానిక బైబిల్ కాలేజీలు కొన్ని వారి ఆహ్వానంపై దర్శించి విద్యార్థులకు, లెక్చరర్లకు A.L.S. కోర్సులు అందచేశారు శాంతవర్ధన్‌గారు, సంగీత సామ్రాట్ మన Good News Messengers Music Director డా॥ జేకి గారి దైవ అభిషేక సంగీత ప్రతిభను అందరూ ప్రశంసించారు. – ఈశ్వర్, మా ప్రత్యేక విలేఖరి.

(ఇతర సభల వార్తలను వచ్చే సంచికలో ప్రచురిస్తాం – ఎడిటర్).

## మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

★ రూ. 10 వేలు పంపివొక అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని sponsor చేయండి. మీ కుటుంబం ఫోటో పంపితే అది కూడా కార్యక్రమంలో చూపడం జరుగుతుంది.

దీనివలన మీరు, మీ బిడ్డలు, మీ బిడ్డల బిడ్డలు దైవాశీస్సులు పొందడమే కాకుండా ఈ T.V. కార్యక్రమాల ద్వారా రక్షింపబడి, ఉజ్జీవింపబడే లక్షలాది మందికి మీరు ఆశీర్వాద కారకులుగా వుంటారు.

★ మీ బిడ్డలను మన అద్భుతఘడియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేదీ, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.

★ Good News Messengers వారి House of Hope అనాథశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.

★ అనంతపూర్ జిల్లా లేపాక్షివద్దగల కంచిక సముద్రం వద్ద నిరుపేద విధవరాలు యిచ్చిన స్థలంలో ఎల్షద్దాయ్ చర్చి భవన నిర్మాణం కై విస్తారమైన కానుకలు పంపండి. దేవుడు మీకు ఇల్లు కట్టిస్తాడు.

★ అద్భుతఘడియ T.V. క్లబ్ మెంబర్లుగా చేరి నెల నెలా రూ.100/-లు, రూ.200/-లు, రూ.500/-లు, ..... యిలా దేవుడు మిమ్మును ఆశీర్వదించి ప్రేరేపించిన కొలది పంపి సేవకు సహకరించి దైవాశీస్సులు పొందండి.

Good News Messengers వారి 12 రకాల పరిచర్యలకై మీ బ్యాంకు డ్రాఫ్టులు Good News Messengers పేరుమీద క్రింది అడ్రస్‌కు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, 222, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – 522 004.



# అత్యంత ప్రియునితో సాన్నిహిత్య సంబంధం



ప్రస్తుతం ప్రభుని సన్నిధిలో ఆయన ముఖారవిందాన్ని తనివితీరా చూస్తూ ఆనందిస్తున్న కీ॥శే॥ డా॥ D.G.S. దినకరన్‌గారు నాకెంతో సన్నిహితులు. నేను స్వయంగా పూనుకొని, కొందరు మీలాంటి ఆప్తుల సహాయంతో మొదట 1984లో గుంటూరులో అతిఘనంగా Jesus Calls మహాసభలు నిర్వహించడం జరిగింది. ఇక్కడే వారు కారుణ్యదర్శనం పొందారు. అంతవరకూ జరిగిన సభలలో అవే గొప్పవని దినకరన్‌గారు ప్రశంసించారు. 'Santha Vardhan is our voice in A.P.' అని బహిరంగంగా ప్రకటించారు. 1997వ సంవత్సరంలో తిరిగి 13 ఏళ్ల తర్వాత 1997వ సంవత్సరంలో నేను తిరిగి పూనుకొని అనేకుల సహాయ సహకారాలతో గుంటూరులో Jesus Calls మహా సభలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

దినకరన్‌గారు నన్ను కౌగలించుకొని '1980'లో మీ కుమార్తె హన్నా ప్రశాంతి ప్రభుని వద్దకు వెళ్లింది. ఇప్పుడు నా కుమార్తె ఏంజెల్ కూడా అక్కడకు వెళ్లిపోయింది' అని కన్నీరు విడిచారు.

ఆ సభలలో వారి కుమార్తె ఏంజెల్ స్మృత్యర్థం నేను విడుదల చేసిన 'ఆణిముత్యాలు' అనే ఆడియో కేసెట్‌లోని పాటలు విని ఎంతగానో పరవశించి ప్రశంసించారు.

దినకరన్‌గారొక గొప్ప ప్రవక్త. మహా ప్రార్థనావీరుడు. కోటానుకోట్లమందికి ఆశీర్వాదకారకునిగా దేవుని ద్వారా దీవించబడ్డారు. ఆయనతో సాన్నిహిత్య సాహచర్యం, అనువాద పరిచర్యల్లో నేను వారి పాలిభాగస్తుని కావడం దేవుని కృప.

మూడవసారి తిరిగి గుంటూరు సభలకు వారిని కుటుంబసమేతంగా ఆహ్వానించే నా ఆలోచన నెరవేరలేదు. కానీ మళ్లీ 13 ఏండ్ల తర్వాత గుంటూరులో బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో 2010 ఫిబ్రవరి 11,12,13 తేదీలలో జరిగే Jesus Calls మహాసభలు జరుపడానికి వారి కుమారులు దేవుని హస్తాలలో అంతర్జాతీయంగా బలంగా వాడబడ్తున్న డా॥ పాల్‌దినకరన్‌గారు కుటుంబసమేతంగా రావడం ఎంతో ఆనందదాయకమైన విషయం.

ప్రచండమైన ఉజ్జీవాన్ని కురిపించే ఈ సభల విజయం నిమిత్తం మీరందరూ ప్రార్థించాలని ముఖ్యంగా మీ ధారాళమైన కానుకలను విశేషంగా పంపి దైవాశీస్సులు పొందుకోవాలని మనవి. మీరు మా ద్వారా ఈ కానుకలు అందించి మా వద్ద నుండి ఖచ్చితమైన Jesus Calls రసీదు పొందుకోవాలని మనవి. మీ కానుకలు 2010 ఫిబ్రవరి 12 వ తేదీ శనివారం లోగా మాకు చేర్చాలని మనవి. అదేరోజు రెండవ శనివారం రాత్రి 11 గంటలకు మన గుంటూరు కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్ చర్చిలో జరిగే All Night Prayer లో కూడా మీరు పాల్గొనాలని ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. Jesus Calls మహాసభలలో ఆ రోజున కీ॥శే॥ డా॥ D.G.S. దినకరన్‌గారి స్మృత్యర్థం వెలువరించే మన ప్రత్యేక V.C.D. నిమిత్తం కూడా ప్రార్థించమనవి.


ఇట్లు
ప్రభువునందు మీ

ఫోన్లు (0863) 2354536
సెల్ : 9848113886

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** (Patron, Jesus Calls Campaigin in Guntur)

**డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, ఎల్షద్దాయ్ చర్చి, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆం.ప్ర.**




**2010 యేసు పిలుచుచున్నాడు - JESUS CALLS**

## కోస్టల్ ప్రార్థనా ఉత్సవములు

**2010 ఫిబ్రవరి 12,13,14** (శుక్ర, శని, ఆదివారాలలో)

**స్థలం :**
**బ్రహ్మానంద స్టేడియం, గుంటూరు**
**ప్రతిరోజు సాయంత్రం గం. 5-30 ని॥లకు**




## నీ కొరకే ఈ మహిమగల 3 రాత్రులు (నీ దుఃఖదినములు సమాప్తములగును)

## సువార్తికుని పాదములు ఎంతో సుందరములు - యెషయా 52:7

**ఆయన సంచరించుచూ యెరికో పట్టణములో ప్రవేశించి దానిగుండా (మధిర) పోవుచుండెను - లూకా 19:6**

దైవజనులు బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్‌గారు దేవునిచేత ఏర్పరచుకున్న ఒక ప్రవక్త. అద్భుతములు చేయుశక్తి, అభిషేకము పొందిన వారై ప్రపంచ సువార్తికునిగా, వాడబడుచున్న గొప్ప ఉజ్జీవ ప్రసంగీకులు స్వస్థతా వరముగల దైవజనులు దేవునిచేత ప్రేరేపింపబడి ఈ నూతన సంవత్సరములో మన పట్టణానికి దేవుడు పంపించుచున్నాడు. ఈ దైవజనుల ద్వారా లక్షలకొలది ప్రజలు దీవెనలు స్వస్థత, రక్షణ పొందారు. ఇలాటి దైవ జనులను దేవుడు ఈ సంవత్సరము నీ కొరకు పంపుచున్నాడు గనుక ఈ గొప్ప సదావకాశమును విడిచిపెట్టక సద్వినియోగము వచ్చుచున్నాడు. నీ జీవితంలో ఏ సమస్యకైన ఈ రోజులలో నీకు సహాయము చేయును. గనుక తప్పక పాల్గొనుము.

అప్పుల చేత బాధపడుచున్నావా, రోగములచేత సతమత మవుతున్నావా, దురాత్మలచేత పీడింపబడుచున్నావా,
నిరుద్యోగ సమస్య, వివాహ సమస్య, సంతాన సమస్య, విద్యలో విజయ సమస్య , మానసిక వేదన,
ఆర్థిక ఇబ్బందిలో ఉన్నావా! వచ్చి దేవుని మహిమను చూచి దైవాశీస్సులు పొందండి.

## అయితే మీ కోసమే! రండి!!

## యేసు చెప్పెను "నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూచెదవు

ఇట్లు
ఆహ్వానించువారు

గమనిక : 14,15 తేదీ ఉదయకాలం 11 గంటలకు కూడా కుటుంబ ఆశీర్వాద సభలు, యవ్వనస్తుల సభలు జరుపబడును.

## దైవజనులు శాంతవర్ధన్‌గారి ప్రార్థనల ద్వారా పరిశుద్ధాత్మ ప్రభంజనం! దేవునికే మహిమ !











వ్యక్తిగత ప్రార్థనలు

ప్రత్యేక ప్రార్థనలు





## మిషనరీలుగా , హతసాక్షులుగా యిక మా భావిజీవితాలు అంకితం అని ఈ సభల ఫలితంగా ప్రభుని సేవకు అంకితం చేసుకున్న యువత!








నాగాలాండ్ under16
క్రికెట్ టీం
ప్రభునికి అంకితం

దైవజనులు డా॥ M.S. శాంతవర్ధన్‌గారికి, డా॥ జేకికి
నాగాలాండ్ మాజీ పోలీస్ ఛీఫ్ కుటుంబంచే
నాగాజాతుల విజయపీఠం పై వస్త్రాలచే సన్మానం

ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ శ్రీ జమీర్ గారి కుమారుడు
నాగాలాండ్ M.L.A అకోక్ జమీర్ గారి గృహంలో
డా॥ M.S. శాంతవర్ధన్‌గారు, డా॥ జేకికి ప్రత్యేక ఆతిథ్యం








అన్నిరకాల పరీక్షలకు వెళ్లే విద్యార్థులందరికి ప్రత్యేక ప్రార్థనాశీస్సులు

గుంటూరు కన్నావారితోట 4వ లైనులోని ఎల్షద్దాయ్ చర్చిలో

2010 ఫిబ్రవరి 7 ఆదివారం ఆరాధనలో

ఉదయం 11గంటల నుండి మ॥ 2 గంటల వరకు

దైవజనులు డా॥ M.S. శాంతవర్ధన్‌గారి

38వ వివాహ మహోత్సవం కూడా ఆనాడే!




గుంటూరుజిల్లా గ్రాండ్ క్రిస్మస్‌లో శ్రీ॥శే॥ డా॥ Y.S. రాజశేఖర్‌రెడ్డి గారి స్మృత్యర్థం దైవజనులు శాంతవర్ధన్‌గారు నిర్మించిన 'శాశ్వతప్రేమ' V.C.D. ని ముఖ్యమంత్రి అల్లుడు అంతర్జాతీయ సువార్తికుడు అనిల్ గారిచే విడుదల— House of Hope అనాథ పిల్లలచే నృత్య ప్రదర్శనలు







దైవజనులు శాంతవర్ధన్‌గారిని ప్రేమతో సాదరంగా స్టేజ్ పైకి ఆహ్వానించి ప్రక్కనే కూర్చుండబెట్టుకున్న అనిల్ గారు







అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు: 0863-2354536, Cell : 9848113886

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| ప్రతి సోమవారం | ప్రతి మంగళవారం | ప్రతి బుధవారం | ప్రతి శుక్రవారం |
|---|---|---|---|
| ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | ఉదయం 7 గంటలకు City కేబుల్ ద్వారా ప్రకాశం జిల్లాలో | రాత్రి 8 గంటలకు సువార్తవాణి T.V. ఛానెల్లో (గుంటూరుజిల్లా) |


Regd. No. : GTR/58/2009
RNI. No. : APTEL/2008/26593


To


If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA



Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.